

ఆంధ్ర యువజన : :
: ఫెడరేషన్ పక్ష పత్రిక

సంపుటి 2 * ఆగస్టు 5
సంచిక 10 * 1948

ప్రత్యేక సంచిక

సంపాదకీయం

ఆగస్టు 15

ఆగస్టు 15 సమీపిస్తోంది. కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు "స్వతంత్ర" ప్రభుత్వపు గద్దెలెక్కి ఆనాటితో సంవత్సరం పూర్తవుతుంది. సామ్రాజ్యవాదులు "అధికార ప్రధానం" చేశామన్నారు. కాంగ్రెసు నాయకులు అధికారం "ప్రజలహస్తగతం" అయింది కాబట్టి యిక పోరాటాలు అవసరంలేదన్నారు. ప్రజలు తమకిక సుఖప్రదమైన భవిష్యత్తు వుంటుందని ఆశించారు.

కాని సామ్రాజ్యవాదుల బూటకపు మాటలను నమ్మమని కాంగ్రెసు నాయకులు ప్రకటనలపై ప్రకటనలు గుప్పిస్తుంటే, మరోప్రక్కనుండి సామ్రాజ్యవాదులిచ్చిన 'స్వాతంత్ర్య' నిజస్వరూపాన్ని బట్టబయలుచేస్తూ అతివాద శక్తులొక ప్రకటనచేశాయి. అతివాదశక్తులలో ప్రధానమైన కమ్యూనిష్టుపార్టీ, ఫార్వర్డుబ్లాకు, దేశంలోని కార్మిక, కర్షక, యువజన, విద్యార్థి సంస్థలీ హెచ్చరికనుచేసాయి. సామ్రాజ్యవాదులు ప్రదానంచేసిన "స్వతంత్రం" బూటకపు స్వతంత్రమని, రోజురోజుకు అణచ శక్యంగాకుండా వుధృతమవుతున్న మన ప్రజావుద్యమాలను అణచడానికై బ్రిటిష్ సామ్రాజ్యవాదుల, భారతపెట్టుబడిదారీ వర్గాల మిలాఖత్ స్వరూపమే యీ "స్వతంత్ర"మనీ, స్పష్టంచేశాయి. ఈ మిలాఖత్‌ను కప్పిపుచ్చుకొనుటకుగాను, ప్రజలపక్షంవదలి కాంగ్రెసు నాయకులు సామ్రాజ్యవాదులపక్షంతో చేరి ప్రజలకు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకొనుటకుగాను "స్వాతంత్ర్య" ప్రదానాలని వారు ప్రకటనలు చేస్తున్నారని అతివాదశక్తులు హెచ్చరికచేశాయి. ఇటువంటి హెచ్చరికనే ఆంధ్రయువజనులను, విద్యార్థులను వుద్దేశించి 1947 ఆగస్టు సంచికలో "నవయుగ" హెచ్చరించింది. మా హెచ్చరిక సక్రమమయినదని సంవత్సరపు చరిత్ర ఋజువుచేసింది. సామ్రాజ్యవాదుల దయతో కాంగ్రెసు నాయకులు సంపాదించిన 'స్వతంత్రం' యొక్క నిజస్వరూపాన్ని భారతప్రజలు తమ నిత్యానుభవములో చూడగలుగుతున్నారు.

ఆగస్టు 15 నాటికిభారతదేశం 'స్వతంత్ర'మై సంవత్సరము పూర్తిఅవుతుంది ఈసంవత్సర "స్వతంత్ర" జీవనంలో ప్రజలు పొందగలిగిన దేమిటి? వారుచేసిన వాగ్దానాలేమిటి? ప్రజలకు ముట్టజెప్పుతున్న దేమిటి? లాఠీలు, తుపాకులు, అరెస్టులు, నిర్బంధాలు.

అధికారం స్వీకరించి సంవత్సరమయినా ప్రజాసామాన్యపు దుస్థితిని తొలగించే చట్టాలను చేయుటకు "వ్యవధి చాలలేదు" కాని నష్టపరిహారం పేరుతో జమీందార్లకు కోట్లు కట్టబెట్టుటకు దేశ ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల పెత్తనాన్ని స్థిరం చేయుటకు సంస్థాన ప్రజా పోరాట ప్రవాహంలో కొట్టుకు పోకుండా మిలటరీ పోలీసు రక్షణనిచ్చి నవాబులను, జమీందార్లనుకాపాడుటకై యేచట్టాలు అడ్డురాలేదు. కంట్రోళ్ళను తొలగించి జీవితావసర వస్తువులు ప్రజలకు దొరకకుండా చేయుటకుదోపిడీ వర్గాలకుప్రజలప్రాణాలతో చెలగాట మాడేందు కనుకూలమైన చట్టాలు చేయుటకు యే "క్లిష్టసమస్యలు" అడ్డురాలేదు.

"సర్వ స్వతంత్రులమని" డబ్బాకొట్టే నాయకులు భారత దేశం బ్రిటిష్ కామన్వెల్తు నుండి వైదొలగడానికి యిష్టపడుటలేదు. బ్రిటన్‌లోని "అధికార ప్రదాతల" అభీష్టానికెదురు పోకుండా భారత రక్షణకు కీలకాలయిన ప్రదేశాల మీద, నౌకా సైనిక దళాలమీద అధికారాన్ని వారికే వప్పచెప్పికూర్చున్నారు. అంతర్జాతీయ రాజకీయాలలో భారతదేశాన్ని ఆంగ్లో అమెరికనుల చదరంగపు ఎత్తులలో పావికగా వుపయోగించుకొనేటట్లు చేస్తున్నారు. అన్నిటికంటే అవమానకరమైన విషయంయేమంటే బర్మా మలయా స్వతంత్రోద్యమాలనణచేందుకు సామ్రాజ్యవాద మిలటరీ వ్యూహంలోభారతసేనల నుపయోగించుకొనేటట్టు చేయడం.

"స్వతంత్ర" రాజ్యాంగం పేరుతో నిరంకుశ అధికారాలను పాలకులకు కట్టబెడుతున్నారు. ఎన్నడో అంగీకరించబడిన భాషాప్రయుక్త రాష్ట్రసూత్రానికి స్వస్తివాచకం చదవబడింది. ప్రత్యేకపరిస్థితుల పేరిటప్రజలపౌరసత్వహక్కులుహరించబడ్డాయి. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కూడా చేయ సాహసించని నిరంకుశ చట్టాలను చేశారు. ప్రజాసమస్యలను పరిష్కరించమని కోరిన వారందరిపైన ఆఖరుకు కాంగ్రెసు ఎం. ఎల్. ఏ.ల పైనకూడా ఫాసిస్టు నిర్బంధ విధానం అమలుజరుపబడుతున్నది. కొద్దిలో చెప్పాలంటే కాంగ్రెసు నాయకులు సాధించిన "స్వాతంత్ర్యం" ప్రజాసామాన్యానికిగాదు. ప్రజాకంటకులైన దోపిడీవర్గాలకు వారి స్వార్థాలకొరకే "ప్రజా" ప్రభుత్వం చేసే చట్టాలు. వారికే "స్వతంత్ర" ప్రభుత్వపు అండ. ప్రజాసామాన్యానికి-నిరంకుశ చట్టాలు, తుపాకులు, జైళ్లు, లాఠీచార్జీలు. ఇదీ సంవత్సరం "స్వతంత్రం"లో ప్రజలనుభవించింది.

నేటి ఆగస్టు 15 న ప్రజలు చేయవలసినది ఆర్భాటాలతో వుత్సవాలు జరుపుటగాదు. 1947 ఆగస్టు 15 నుండి గద్దెకెక్కిన నాయకమ్మన్యులు సామ్రాజ్యవాదుల పక్షంలో చేరి ప్రజాసామాన్యానికిచేసిన ద్రోహాన్ని ఎలుగెత్తి చాటడం. సంవత్సరమంతా వారు అధికారాన్ని ప్రజల రక్తమాంసాలను పీల్చి పిప్పిచేసే దోపిడీవర్గాల రక్షణకొరకెలా వుపయోగించబడిందీ, ప్రభుత్వాధికారమంతా ప్రజావుద్యమాల నణచడానికి ఎలా వుపయోగించబడిందీ వాడవాడనా ప్రజలకు తెలయపర్చాలి. పరిశ్రమలు జాతీయం చేయబడి, జమీందార్లకు నష్టపరిహారంలేకుండా రద్దుచేయబడి, 8 గంటల పని, దున్నేవాడికే భూమి, నిరుద్యోగ, నిరక్షరాస్యతల నిర్మూలనం సాధించబడినప్పుడే, పౌరసత్వహక్కులు గ్యారంటీ చేయబడినప్పుడే "స్వాతంత్ర్యం" నిజమైన స్వాతంత్ర్యం అవుతుంది. అట్టి నిజమైన స్వాతంత్ర్యంకొరకు జరిగే పోరాటంలో ప్రజలంతా ఐక్యమవ్వాలని చాటాలి. నేడు ప్రతిరాష్ట్రంలోను ప్రజావుద్యమాలపై అమలుజరుపబడుతున్న నిర్బంధ విధానాన్ని నిరసించాలి. పౌరసత్వ హక్కుల రక్షణకు ప్రజలంతా ఐక్యమయ్యేటట్లు చేయాలి. దోపిడీవర్గాల కనుకూలపంథాను వదలి కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకోర్కెల నమలుపరచాలని జరిపే పోరాటాల్లో ప్రజలను సమీకరించాలి. ఇదే ఆగస్టు 15 న ఆంధ్ర యువకులు, విద్యార్థులు అనుసరించవలసిన కార్యక్రమం. నేటి "స్వతంత్రం" యొక్క నగ్నస్వరూపాన్ని ప్రజల ముందుంచండి.

పండిట్ జీ నీవెటు?

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు విద్యార్థి ఉద్యమంపై ప్రారంభించిన నిర్బంధవిధానాన్ని నిరసిస్తూ, ఇటీవల ఢిల్లీ విద్యార్థులు ప్రదర్శనాలు జరిపారు. ప్రధాని నెహ్రూను విద్యార్థిప్రతినిధులు కలిసికోగా, తాను విషయాలు పరిశీలిస్తానని, అకారణంగా విద్యార్థి కార్యకర్తలు నిర్బంధింపబడకుండా చూస్తానని మాటయిచ్చారు. తర్వాత నెలలు గడచినవి నెహ్రూనుండి సమాధానమల్లా రోజురోజుకు నిర్బంధ మెక్కువవ్వటమే. అకారణంగా మరికొందరు విద్యార్థి కార్యకర్తలను అరెస్టుచేయడమే.

ఈ పరిస్థితులలో విసిగి వేసారి వందల సంఖ్యలో ఢిల్లీవిద్యార్థులు పండిట్ నెహ్రూ నివాసంముందు "విద్యార్థి కార్యకర్తలను విడుదలచేయండి!" "నిర్బంధవిధానమును ఆపండి!" అని నినాదాలిస్తూ ప్రదర్శనాలు చేశారు. పండిట్ నెహ్రూ తమకు దర్శనమివ్వాలని కోరారు. నెహ్రూ ఆంతరంగిక కార్యదర్శి ప్రధాని పని హడావుడిలో నుండుట చేత తమ్ము కలుసుకొనుటకు వీలులేదని చెప్పి విద్యార్థులను శాంతంగా తిరిగివెళ్ళమన్నాడు. ఈ సమాధానం విద్యార్థులను సంతృప్తి పరచలేదు. ప్రధానివచ్చి తమ్ము కలుసుకోవాలని తమ విజ్ఞప్తిని వినాలని పట్టుబట్టారు విద్యార్థుల యీ దీక్షనుజూసి నెహ్రూ కార్యదర్శి దిగిరాక తప్పలేదు విద్యార్థిప్రతినిధులను నల్గురిని నెహ్రూ దర్శనార్థం పంపుట కంగీకరించాడు. వీరు ప్రధానిని విద్యార్థులను కలసికొనుటకు అంగీకరించమని ప్రార్థించుటకు మాత్రమే లోనికెళ్ళారు. ప్రధాని వీరి విజ్ఞప్తిని తిరస్కరించి మారుద్వారంగుండా తన భవనాన్ని వదిలివెళ్లాడు

ప్రధానియొక్క యీ చర్య విద్యార్థుల దృష్టిలో పడకుండ బోలేదు ప్రధానియొక్క యీ ప్రవర్తన విద్యార్థులను, అప్పుడేవచ్చి విద్యార్థుల ప్రదర్శనలలో కలిసిన గుమస్తాలను, కాందిశీకులను మరింత రెచ్చగొట్టింది. ఇప్పటికే వెయ్యిమంది పయిబడియున్న యీ ప్రదర్శకులు నెహ్రూకారుని వెంటాడి, తమ సమస్యలను వినకుండా పోవీలులేదని కారు నడ్డగించారు ఈ పరిస్థితులలో నెహ్రూకారు నాపి, విద్యార్థులను కలుసుకొనక తప్పలేదు మండుటెండలో ఢిల్లీరోడ్డుప్రక్క విద్యార్థులు పండిట్ నెహ్రూపై తన ప్రభుత్వ నిర్బంధ విధానాన్నిగూర్చి ప్రశ్నలవర్షం కురిపించారు.

విద్యార్థులు తాము క్రితంసారి ప్రధానిని కలుసుకొన్నప్పుడు విద్యార్థి నాయకుల వారంట్లు అరెస్టుల విషయమై తాను ప్రత్యేకంగా పరిశీలిస్తానన్న వాగ్దానమేమయిందని గుర్తుచేశారు.

"నాకా విషయం గుర్తులేదు. కాని వారి కేసులకు సంబంధించిన అధికారులకు పంపి ఉంటాను" అని సమాధానమిచ్చి, మీ రేపక్షానికి చెందిన విద్యార్థులని ప్రధాని ప్రశ్నించాడు

విద్యార్థులు: మేమందరం విద్యార్థులం. మా రాజకీయాలు, విభేదాలు ఏమైనా ప్రజాస్వామిక స్వాతంత్ర్యముల కొరకు పోరాడుటకు మేం ఐక్యమైయున్నాం

పండిట్ జీ: మీ కోర్కెలేమిటి?

విద్యార్థులు: విద్యార్థినాయకులను విడుదల చేయమని, దేశమంతటా ప్రారంభించిన నిర్బంధవిధానాన్ని ఆపమని కోరుతున్నాం. మా విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయాలు ఎందుకు సీళ్ళు వేయబడ్డాయి? నిర్బంధాలు అరెస్టులు ఎందుకు? నెహ్రూ యీ విద్యార్థుల యీ ప్రశ్నకు తాను ప్రతి వ్యక్తియొక్క కేసుల చరిత్ర పరిశీలిస్తానని జవాబిచ్చాడు.

విద్యార్థులు 'మిమ్ము మేం దానం ధర్మాలు జేయమనికోరటంలేదు. ప్రభుత్వాన్ని నిర్బంధితులపై చార్జీలుపెట్టి విచారించమని చెప్పుతున్నాం ఢిల్లీ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు బరిక్ రాన్ ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు ఆయుధాలు ప్రోగుజేయుచున్నాడనే నేరంపై డిటైన్ చేయబడ్డాడు. ఈ ప్రకటనలోనిబూటకం మాకుబాగా తెలుసు మీరు చెప్పినట్లు నిర్బంధితుల కొందరిని గురించి "పరిశీలించుట" మమ్ము సంతృప్తి పరచదు. ఈ విధంగా విడుదల చేయబడ్డవారు మరుక్షణం అరెస్టు చేయబడరని హామీ ఏమిటి? మేం కోరేదల్లా నేడు మీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధవిధానాన్ని పూర్తిగా ఆపుచేయమనే."

ఒక విద్యార్థి పండిట్ జీ! అరస్టయ్యే సమయంవరకు పుష్టిగా, ఆరోగ్యంగాయున్న వ్యక్తులు, అరెస్టయిన మరుసటిరోజునే ఒంటి నిండా గాయాలతో జైలులో మరణించటం జరిగింది. ఇదెలా సంభవం! నిత్యం మలబారు మొదలైనచోట్ల చేయబడుతున్న అమానుష చర్యలు, ఘాతుక నిర్బంధవిధానం మీరెలా సమర్థించగలరు? విద్యార్థుల యీ ప్రశ్నలతో ప్రధాని నిప్పులు త్రొక్కినట్లయి "మలబారు ప్రసక్తి నాముందు తేకండి. అచ్చట ప్రజలు తిరగబడ్డారు. తిరగబడేవాళ్ళకు తుపాకితో సమాధానం చెప్పవలసియుంది ఈ క్లిష్టపరిస్థితులలో ప్రజల పౌరసత్వహక్కులన్న సమస్యయే లేదు"

"ప్రజలు తిరగబడే పరిస్థితులేర్పడితే మరి ప్రభుత్వం చేస్తున్న సేవ ఎవరికి?" అన్న విద్యార్థుల ప్రశ్నకుపండిట్ జీ నుంచి సమాధానంలేదు.

ప్రజల యీ తిరుగుబాటుకు అసలు కారణం నేటి భూస్వాములు, వారి దోపిడీవిధానం వల్ల వ్యాపిస్తున్న క్షామ పరిస్థితులని విద్యార్థులు వివరించగా, నెహ్రూ అసలు బాటుసదలి మీరు 'పీపుల్స్ ఏజ్'ని (భారత కమ్యూనిస్టు పార్టీ పత్రిక) ఒట్టిపట్టి అదంతా నాముందు వెళ్ళగ్రక్కుతున్నారు"అని మండిపడ్డారు.

నిర్బంధ విధానాన్నిగూర్చి విద్యార్థులు నెహ్రూకు నివేదిస్తూ "ప్రభుత్వ పెట్టుబడిదార్ల, భూస్వాముల అనుకూలపంథాతో నడుస్తుంది అందుచేత మీరు ప్రజా సమస్యలలో ఒక్కటికూడా పరిష్కరించలేక పోయారు. అందువలన ప్రజలలో ప్రభుత్వంయెడ వ్యాపిస్తున్న అసంతృప్తిని అణచుటకు నిర్బంధ విధానానికి పూనుకొన్నారు!! అని గుచ్చిఅడిగారు

ఈ సమయంలోనే ఒక విద్యార్థి భారతదేశానికిగూడ "మార్షల్ ప్లానుల" ఆహ్వానించాలనే ప్రభుత్వ ధోరణిని విమర్శించాడు.

(మిగతా 18 వ పేజీలో)

యుగోస్లావియా తెరమరుగు

ఇటీవల యుగోస్లోవియా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం, ముఖ్యంగా టిటో, కార్డేలీ మొదలైనవారు అవలంబిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ కమ్యూనిస్టు పార్టీలసమాచార శాఖ (కోమిన్‌ఫారమ్) చేసిన తీర్మానాన్ని ప్రపంచ పెట్టుబడిదారీ పత్రికలన్నీ వింత వింత వ్యాఖ్యానాలతో తమకుపయోగపడే విధంగా భాగాలనెత్తి ప్రకటించసాగాయి దీన్ని రష్యా యుగోస్లోవియాల మధ్య తగాదాగా చిత్రిస్తూ తూర్పు యూరప్ దేశాల్లో పరస్పర వైషమ్యాలు హెచ్చినట్లూ, కనుక యూరప్‌లో తమ ఆటలు స్వేచ్ఛగా సాగేట్లూ చంకలెగరవేస్తూ ప్రచారం మొదలెట్టారు. కోమిన్‌ఫారం విమర్శనను సోవియట్ నియంతృత్వంగా చిత్రించి టిటోను నియంతృత్వాన్ని నిరాకరించి నిలబడ్డ వీరునిగా పొగడటం అసలు విషయాలను మరుగుపర్చటం జరుగుతుంది ఈదుష్ప్రచారానికివీలుగా తీర్మానంయొక్క పూర్తి పాఠాన్ని ఏపెట్టుబడి దారుల పత్రిక ప్రకటించలేదు.

రెండవ ప్రపంచయుద్ధ పర్యవసానంగా అనేక దేశాల్లో పెట్టుబడిదారీ వర్గప్రాబల్యం పోయింది తూర్పు యూరప్ దేశాల్లో సామ్రాజ్యవాదుల వారి గులాములైన దేశీయ పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాల పెత్తనం పోయి నూతన ప్రజాతంత్ర ప్రభుత్వాలేర్పడ్డాయి పెట్టుబడిదారీ విధానంనుండి బయటబడి సోషలిజం వైపు పురోగమిస్తున్న ఈదేశాలు సోవియట్‌రష్యా నాయకత్వాన సామ్రాజ్యవాదుల కుట్రల నెదుర్కొంటూ పరస్పర మైత్రితో శాంతి స్వాతంత్ర్యాలను కాపాడేందుకు కంకణం కట్టాయి. ప్రపంచాధిపత్యంకోసం తాపత్రయపడుతూ మూడో యుద్ధానికి కాలుదువ్వుతున్న అమెరికా ప్రభుత్వాలకు యివి ప్రతిబంధకంగా వున్నాయి. అమెరికా ఆర్థిక దిగ్బంధనతో దెబ్బకొట్టాలనుకున్నా తమ పరస్పర సహకారంవల్ల సోవియట్ సహకారం వల్లా ప్రజాతంత్ర ప్రణాళికలతో పునర్నిర్మాణ కార్యక్రమంతో పురోగమిస్తున్నాయి. ప్రపంచ పెట్టుబడిదారీ విధానానికే ప్రమాదకరంగా తయారౌతున్న ఈ ప్రజాతంత్ర ప్రభుత్వాలను పడగొట్టాలని సోవియట్‌తో మైత్రిని చెడగొట్టాలనీ ఆయా దేశాల్లో తమ అడుగు జాడల్లో నడిచే విద్రోహవర్గాల ఆధారంతో అమెరికా కుట్రలు సాగిస్తోంది సామ్రాజ్యవాదుల ఈ కుట్రలను ప్రతిఘటిస్తూ తమ స్వతంత్రాన్ని ప్రజాతంత్రాన్నీ కాపాడుకునేందుకు ఆయా దేశాల ప్రజాస్వామిక శక్తులన్నీ కలిసి ప్రజాతంత్ర సంఘటనలుగా ఏర్పడి పనిచేస్తున్నాయి ఈ సంఘటనల్లో ఆ దేశాల కమ్యూనిస్టు పార్టీలు ప్రధానపాత్ర నిర్వహిస్తున్నాయి

అమెరికన్ సామ్రాజ్యవాదుల కుట్రలను ఎదుర్కొంటూ తమ స్వతంత్రాన్ని కాపాడుకుంటూ ప్రజాస్వామ్యంవైపు, సోషలిజంవైపు పురోగమించటానికి తమతమ అనుభవాలను ఒకరికొకరు తెలియపర్చుకుంటూ లోపాలోపాలను పరస్పరం విమర్శించుకుని సరిదిద్దుకుంటూ పోరాటాన్ని తీవ్రతరంచేసి సంఘటితపర్చుకోవాలనే ఉద్దేశంతో యూరప్‌లోని కమ్యూనిస్టు పార్టీలు సమాచారశాఖను (కోమిన్‌ఫారమ్) యేర్పరచాయి. ఇవి తమ తమ కార్యకలాపాలనూ, అనుభవాలనూ ఒకరికొకరు తెలియజేసుకోవటంతోపాటు లోపాలోపాలను విమర్శించుకునేందుకు గూడా యీ సమాచారశాఖలో సభ్యులుగావున్న పార్టీల కర్తవ్యం

ఈ దృష్టితోనే యుగోస్లోవియా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ అవలంబిస్తున్న జాతీయ, అంతర్జాతీయ విధానం ప్రజాతంత్ర శక్తులకు నష్టంకలిగించి సామ్రాజ్యవాదుల కుట్రలకు దోహదమిచ్చేదిగా వుందని యుగోస్లోవియా ప్రజాస్వామ్యానికే ప్రమాదకరంగా పరిణమించేదిగా వుందనీ దేశంలో విద్రోహవర్గాలు తలెత్తి తిరిగి దెబ్బకొట్టేందుకు అవకాశమిస్తుందనీ విప్లవ పోరాటంలో ఎక్కువ అనుభవముండి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖస్థానమాక్రమించే సోవియట్ కమ్యూనిస్టుపార్టీ విమర్శించింది. ఈ విమర్శనను సోదర యుగోస్లోవియాపార్టీ కంటజేసింది యుగోస్లోవియా పార్టీ నాయకత్వం యీ విమర్శనను తమ పార్టీలో చర్చలకు పెట్టపోవటమే గాకుండా సౌభ్రాతృత్వంతో విమర్శనయిచ్చి సోవియట్ పార్టీపై ద్వేషపూరితంగా ప్రవర్తించటం మొదలుపెడితే ఈ సమస్యను చర్చించేందుకు సమాచారశాఖ కోమిన్‌ఫారమ్ సమావేశమయింది ఈ సమావేశంలో యుగోస్లోవియా పార్టీనాయకులు పాల్గొన నిరాకరించారు. దానిపై కోమిన్‌ఫారమ్ చర్చించి యుగోస్లోవియా పార్టీనాయకత్వం అవలంబిస్తున్న పాలసీలోని లోపాలను విమర్శిస్తూ తీర్మానం చేసింది తీర్మానంలో చూపిన ప్రధాన లోపాలు యీదిగువ యిస్తున్నాం.

యుగోస్లోవియా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం మార్క్సిస్టు మూలసూత్రాలకూ, కార్మిక వర్గ అంతర్జాతీయతకూ విరుద్ధంగా సంకుచిత జాతీయతతో తప్పుడు సిద్ధాంతాలననుసరిస్తోంది

సోవియటు యూనియన్‌తో మైత్రికి భంగం కలిగేలా, సోవియటు కమ్యూనిస్టులపై (బోల్షివిక్ పార్టీపై,) ట్రాట్స్కీవాదులలో, 'సోవియటు పతనం, బోల్షివిక్కుల దుర్నీతి, అంటూ విషప్రచారం చేస్తోంది.

సోవియటు విదేశాంగ విధానాన్ని సామ్రాజ్యవాదుల విదేశాంగనీతిలో జమకట్టి, సామ్రాజ్యవాదులతో ప్రవర్తించినట్లు సోవియటు యూనియన్‌తో ప్రవర్తిస్తోంది.

అంతరంగికంగా యుగోస్లోవియా గ్రామసీమలో పెట్టుబడిదారీవర్గాల పెంపుదలను వాటితో వర్గపోరాటాన్ని గుర్తించక యుగోస్లోవియా కమ్యూనిస్టునాయకులు మార్క్సు సిద్ధాంతాలకి, వర్గపోరాటాలకి దూరమవుతున్నారు

పార్టీయొక్క పాత్రను కించపరుస్తూ పార్టీ ఉనికికే ప్రమాదం కలిగిస్తున్నారు. పార్టీ రద్దు అయినట్లే భావించే పరిస్థితులలో పడ్డారు.

పార్టీలో ప్రజాస్వామ్యం, లేక నియంతృత్వం ప్రబలిపోయింది పార్టీ సభ్యునికుండాల్సిన సాధారణ హక్కులుకూడా లేవు విమ

(మిగతా 17వ పేజీలో)

తెలంగాణా రణరంగంలో విద్యార్థి యోధుని బలిదానం!

కామ్రేడ్ పి వెంకటరెడ్డిది నల్లగొండజిల్లా కాసంగోడు గ్రామం మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించాడు విద్యార్థి జీవితంలోనే నైజాం నిరంకుశ పరిపాలన నంతం చేయటానికి కంకణం కట్టుకున్నాడు. ఆయన కార్యదీక్షవల్ల త్వరలోనే నల్లగొండజిల్లా విద్యార్థినాయకులలో ముఖ్యస్థానం ఆక్రమించాడు. అఖిల హైద్రాబాదు, విద్యార్థి యూనియన్ వర్కింగుకమిటీ సభ్యుడుగా ఎన్నుకోబడ్డాడు. ఢిల్లీలో జరిగిన అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ సమాసభకు ప్రతినిధిగా వెళ్ళాడు చినవోగిరాలలో జరిగిన కృష్ణాజిల్లా యువజన మహాసభకు వచ్చాడు ప్రపంచ యువజననాయకుల సందేశంవిన్నాడు నూతన ఉత్తేజంతో, ఉత్సాహంతో కార్యరంగంలోకి ఉరికాడు.

విద్యార్థిగా జీవితం గడుపుతూ, శెలవుల్లో ఇంటికిపోయి సర్దాగా కాలం గడపటం తన కర్తవ్యం కాదని గ్రహించాడు. అది నల్లగొండ తాలూకాలో పోరాటపు ప్రథమ దినాలు ఎటు చూచినా పెద్దగా కదలిక కనబడటం లేదు, వెంటనే కామ్రేడ్ వెంకటరెడ్డి మరి కొందరు విద్యార్థులూ దళాలుగా బయలుదేరారు ఊరూరా ఉద్యమము వ్యాపింపజేశారు ప్రజలలో దేశముఖుల దురంతాలకు వ్యతిరేకంగా నూతనోత్సాహం వెల్లివిరిసింది. రౌడీల దుండగాలకు వ్యతిరేకంగా ప్రజాసైన్యం ఏర్పాటుజేశారు. తాలూకాలో ఒక ప్రాంతానికి కామ్రేడ్ వెంకటరెడ్డి దళనాయకుడు

ఇట్టులపాడు దేశముఖు గ్రామాలలో అన్నారం ఒకటి ఇక్కడ దేశముఖు లంచాలు పట్టటం, ఒకరి భూములు ఒకరికి అక్రమంగా కట్టబెట్టటం పరిపాటి అయ్యింది ఇలా అక్రమంగా కాజేసిన భూములను ప్రజలు తిరిగి పంచుకున్నారు కామ్రేడ్ వెంకటరెడ్డి వారికి నాయకత్వం వహించాడు. ఎవరి భూములు వారికి పంచాడు దీనితో దేశముఖు తాబేదారులైన రౌడీలకు గంగ వెర్రులెత్తాయి. సి. ఐ డి, లుగా తయారయ్యారు కామ్రేడ్ పి వి. (ప్రజలు పిలుచుకునే పేరు)పై కక్ష బెట్టుకున్నారు ఆ చుట్టుపక్కల గ్రామాలలో వున్నట్లు పసిగట్టారు. వెంటనే నకిరేపల్లి పోలీసుస్టేషనుకు రిపోర్టుచేశారు. ఏప్రిల్ 12 వ తేదీ వుదయం 12 గంటల సమయం. పి. వి. మరి 11 మంది దళ సభ్యులతో ప్రవేశించబోతుండేసరికి 9 గుర్రాలపై రౌడీలు చుట్టుముట్టారు. వెంటనే తలాఒక చోటికీ తప్పుకున్నారు. కొందరు హరిజనుల ఇళ్లలోను కొందరు రెడ్ల ఇళ్ళల్లోనూ దాగుకున్నారు పి వి. ని ఒక హరిజన ఇంట్లో కమ్మెలక్రింద దాచారు, ఇంతలోకి లారీలో 30 మంది పోలీసుమూక వచ్చిపడింది హరిజనుల ఇళ్లల్లో 5 గురిని పట్టుకున్నారు పి. వి జాడ చెప్పమని హరిజనులను పట్టుకు చావమోదారు. కాని తమ కంటిపాపలా భావించుకుంటున్న పి. వి. జాడ వారెందుకు చెబుతారు కాని ఒక ద్రోహి ఇల్లిల్లూ తిరిగి చూపించాడు. చివరికి పి వి. ఉన్న ఇల్లు చుట్టుముట్టారు.

వెంటనే మిద్దెపైనుంచి క్రిందికి దూకాడు మరొక ఇంట్లోకి దూకబోతూండేసరికి నైజాం రాక్షసులు రోకలితోబాది, బరిసెతో పొడిచారు. దళసభ్యులు ఆయుధాలు దగ్గరలేవు ఎక్కడో దాచి ఉంచారు. అందుచేత ఏమీ చేయలేని స్థితిలో పడ్డారు ఇంతలోనే యం. వెంకటరెడ్డి అనే మరొక 15 సంవత్సరాల విద్యార్థినికూడా పట్టుకున్నారు పి వి. నీ, యం. వెంకటరెడ్డినీ గ్రామ కేంద్రానికి తీసుకు వచ్చారు. "మిమ్మల్ని ఏం చేయమంటారు?" అని అడిగారు కిరాతకులు. "మమ్మల్ని ఫైర్ చేయండి"అని జవాబిచ్చారా వీరకిశోరాలు. వెంటనే ప్రజలందరిమధ్యా పెట్టి ముందు పి వి నీ తర్వాత యం. వెంకటరెడ్డినీ ఇద్దర్నీ నైజాం రక్కసులు కాల్చి చంపారు. 20 సంవత్సరాల యువకదశలోనే కామ్రేడ్ పి. వి ప్రాణాలను కోల్పోయాడు 'తెలంగాణా ప్రజలకు స్వేచ్ఛ కావాలి' అదే ఆ కామ్రేడ్ ఆశయం! విశాలాంధ్ర స్థాపన జరగాలి! అందుకు కామ్రేడ్ వెంకటరెడ్డి, యం. వెంకటరెడ్డి తమ లేత జీవితపుష్పాలను అర్పించారు. వారి అడుగుజాడల్లో ఆంధ్ర విద్యార్థి యువకులు పురోగమించాలి. వారి ఆశయాలసిద్ధికి త్యాగాలుచేయాలి. అదే ఆ వీరయోధులకు మనం చెల్లించగల కానుక!

వీర తెలంగాణా జిందాబాద్!

విశాలాంధ్ర జిందాబాద్!!

నెల్లూరు విద్యార్థుల నిరసన

ప్రభుత్వనిర్బంధ విధానాన్ని నిరసించుతూ జూలై 29 న సభలు జరపమని యిచ్చిన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ పిలుపు నందుకుని నెల్లూరు విద్యార్థులు విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన తమ తీవ్రఅసమ్మతిని తెలుపుతూ సభ జరిపినట్లు తెలుస్తోంది. పోలీసులు జోక్యం కలుగచేసుకోవాలని చూశారటగాని, విద్యార్థుల ఐక్యశక్తి విపులమయిందట.

తెలుగు పూలు

రచన. నార్ల చిరంజీవిగారు

చిరంజీవి గారు ఆంధ్ర సాహిత్య లోకానికి చిరపరిచితులే. బాల సాహిత్యంలో వారిది అందెవేసిన చెయ్యి. 'తెలుగుపూల' లోని పద్యాలు ఉత్తేజకరంగాను, దేశభక్తి ప్రపూరితంగాను వున్నాయి. బాల సాహిత్యంలో యిటువంటి కృషి ప్రథమం ఈ పుస్తకాన్ని ప్రతి తెలుగుబిడ్డడు చదివి తీరాలి.

"పాణి"

ఐక్య విద్యార్థి ఉద్యమం ద్వారా

విద్యాలయాలలోను, విద్యాలయాల వెలుపల విద్యార్థుల ప్రాథమిక హక్కులపైన, పౌరసత్వ హక్కులపైన జరిపిన ప్రభుత్వ నిరంకుశ దాడికి అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ వర్కింగుకమిటీ తీవ్ర అసమ్మతి ప్రకటించుతోంది. న్యాయసమ్మతమైన అత్యవసర కోర్కెల సాధనకొరకు జరుపబడిన ప్రతి ప్రయత్నమును ప్రభుత్వ పశుబల ప్రయోగంతో ఎదుర్కొనబడింది. విప్లవాత్మకమైన భారతవిద్యార్థి వుద్యమాన్ని నాశనం గావించేందుకు ప్రభుత్వం దేశవ్యాపిత దాడి సాగించుతోంది.

సిండికేటు సమావేశంలో తమ కోర్కెలు నివేదించేందుకు వెళ్ళిన కలకత్తా మెడికల్ విద్యార్థులను యూనివర్సిటీ భవనంలోనే అరెస్టుచేయటం, లాఠీఛార్జీ చేయటం, బాష్పవాయువు ప్రయోగించటం, యూనివర్సిటీ భవనాలను పోలీసులు ఆక్రమించటం విద్యార్థులపై అమలుపర్చు ఫాసిస్టు నిర్బంధ విధానానికి ఇవి ఉదాహరణలు మాత్రమే. హెచ్చు జీతాలు తగ్గింపును కోరినందుకు యు. పి. కేరళ విద్యార్థులు, లాఠీఛార్జీలు, అరెస్టులు ఎదుర్కొనవలసి వచ్చింది. యు. పి. లో 700 మంది విద్యార్థులు అరెస్టు చేయబడ్డారు. (ఇందులో చిన్నపిల్లలు సైతము వున్నారు) అజాద్ హింద్ ఫౌజ్ విడుదల ప్రదర్శనాల వార్షికోత్సవ వూరేగింపుపై కాల్పులు చేయబడ్డాయి. ప్రజా శాంతి రక్షణ చర్య సందర్భంలో తమ అసమ్మతిని ప్రదర్శించేందుకు బెంగాల్ అసెంబ్లీ భవనము ముందు సమావేశమైన విద్యార్థులు మరొకసారి తుపాకిగుండ్ల నెదుర్కొనవలసి వచ్చింది. అంబ్యులెన్సుకారులో రెడ్ క్రాస్ వలంటీరుగా పనిజేస్తున్న ఒక విద్యార్థి కాల్చి చంపబడ్డాడు. ఆంధ్రదేశంలో బాలసంఘం మీటింగును నిషేధించి, లాఠీచార్జీ చేయటంద్వారా మద్రాసు ప్రభుత్వం ఇతర రాష్ట్రాలను మించింది.

అనేక రాష్ట్రాలలో విద్యాలయాధికారులు ప్రభుత్వపు,పోలీసుల ప్రోత్సాహంతో విద్యార్థి వుద్యమాన్ని అణగద్రొక్కటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అనేక సంవత్సరాల వీరోచిత పోరాటాలద్వారాను, అనన్య త్యాగాల ఫలితంగాను సాధించిన ప్రజాస్వామిక హక్కులను తొలగించేందుకు వీరు పూనుకొన్నారు. విద్యార్థులు స్వతంత్ర విద్యార్థి సంస్థలను నెలకొల్పుకొనే హక్కు, మీటింగులు - చర్చలు జరుపుకొనే హక్కుల నరికట్టుతున్నారు. విద్యాలయాలనుంచి వెళ్ళగొట్టడంద్వారాను, చేర్చుకొనకపోవుటద్వారాను, యితర నిర్బంధాలద్వారాను విద్యార్థి వర్కర్లను, విద్యార్థి మిలిటెంట్లను విద్యార్థుల నుండి వేరుపర్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేయబడుతున్నాయి. విద్యార్థివర్కర్ల పేర్లను, పోలీసులకు అందజేయటం దైనందిక విషయము అయింది. కాలేజీలు హైస్కూళ్ళు హాస్టల్సులోకి పోలీసులు తరచుగా ప్రవేశిం



సత్యపాల్ డాంగ్

చటంతో విద్యాసంస్థల పవిత్రత మంటగల్పబడుతోంది.

పశుబల ప్రయోగంతో విద్యార్థి పోరాటాలను ప్రభుత్వం అణచలేక పోయింది. విద్యార్థి వుద్యమంపై దాడి ప్రారంభించింది. ప్రత్యేకంగా విద్యార్థి పోరాటాలలో, అగ్రగాములుగా వున్న విద్యార్థి ఫెడరేషన్ మహాసభను బొంబాయి ప్రభుత్వము చివరినిమిషములో నిషేధించి కాల్పులు సాగించటం, విద్యార్థి ఫెడరేషన్‌ను నాశనము చేయుటకు చేయు ప్రయత్నములో ప్రథమ సూచన మాత్రమే.

గత మూడు మాసములలోను 50 మంది విద్యార్థి వర్కర్లు విచారణలేకుండా జైళ్ళలో బంధింపబడ్డారు. వీరిలో బెంగాలు బీహారు రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శులున్నారు. పెక్కుమంది మీద అరెస్టు వారంట్లు డిటెన్షన్ ఆర్డర్లు జారీ చేయబడి వున్నాయి. అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శిపైకూడా వారంటు జారీ చేయబడింది. విద్రోహకరమైనవి ఏమీకనిపించక పోయినప్పటికి అనేక రాష్ట్ర జిల్లా ఆఫీసులు పోలీసుల దాడులకు గురియై సీళ్ళు వేయబడ్డాయి. దక్షిణ భారతదేశంలోవిద్యార్థి ఫెడరేషన్ ఆచరణలో రహస్యంగా పనిచేస్తున్నది. ప్రముఖ విద్యార్థివర్కర్లనందరిని అరెస్టుచేయుటకు పోలీసులు తయారై

విద్యార్థి ఫెడరేషన్

వుండటంచే విద్యార్థిసంఘ ఆఫీసులలో విద్యార్థి వర్కర్ల సమావేశాలు జరుపుకొనుట అసాధ్యమైంది. ప్రజల రాజకీయ స్వాతంత్ర్యాన్ని పౌరసత్వ హక్కులను రక్షించుటకు వాగ్దానం చేసిన కాంగ్రెసు నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న సమయంలో విద్యార్థి వుద్యమంపై యిట్టి దారుణ నిర్బంధ విధానం అమలుపర్చటం గర్హనీయమని యీ కమిటీ భావించుతోంది.

దేశంలోని ప్రజాస్వామిక శక్తులమీద ప్రజాసామాన్యంయొక్క రాజకీయ స్వాతంత్ర్యంపైన, పౌరసత్వ హక్కులపైన జరుపబడుతున్న నిర్బంధ విధానంలో విద్యార్థి వుద్యమంపై దాడి ఒక భాగమని వర్కింగు కమిటీ గుర్తించుతోంది. వందలకొలది ట్రేడ్ యూనియన్, రైతువర్కర్లు డిటైన్ చేయబడ్డారు. ట్రేడ్ యూనియన్ సంస్థను నిషేధించినప్పటికి అనేక ట్రేడ్ యూనియన్ ఆఫీసులు సీళ్ళువేయబడ్డాయి. న్యాయమైన జీవితభృతికొరకు, కరువుభత్యంకొరకు వుద్యో

వర్కింగ్ కమిటీ తీర్మానం

నిర్బంధ విధానాన్ని ఓడించండి

గములనుంచి తొలగించుటకు వ్యతిరేకంగాను కంట్రోలు రేటులకుగాని చవకధరలకుగాని జీవితావసర వస్తువులు సరఫరాకోరుటు మొదలగు న్యాయమైన కోర్కెలకొరకు సాగించబడిన కార్మిక కర్షక మధ్యతరగతి ప్రజల పోరాటాలు నిరంకుశంగా అణచబడ్డాయి. ప్రతిసమ్మె బాయినెట్లతో అణచ బడింది. 5000 మంది విద్యావంతులయిన యువకులకు మరొక వృత్తిచూపకుండా వుద్యోగముల నుండి బర్తరఫ్ చేయుటకు ప్రభుత్వముపూనుకొన్నది. దీనికి వ్యతిరేకంగా కలకత్తాలోని కేంద్ర ప్రభుత్వోద్యోగులు చట్టసమ్మతిమైన సమ్మె కొనసాగించారు. శాంతియుతముగా పికెటింగు చేస్తున్న 500 మంది ప్రభుత్వోద్యోగులు అరెస్టు చేయబడ్డారు. మలబారులోను బెంగాలు, బీహారు, ఆంధ్రగ్రామాలలోను మార్షల్‌లా ఫాసిస్టు దౌర్జన్యాలు అమలుపర్చబడ్డాయి. ఈప్రాంతాలలో రైతుప్రజా సామాన్యాన్ని, స్త్రీలను కాల్చటం, ఇండ్లు తగులబెట్టడం బాష్పవాయువు ప్రయోగించడం, వందల సంఖ్యలో అరెస్టులు సాగించటం నిత్యకృత్యాలయ్యాయి. దురాశపరులైన ధనిక భూస్వాముల ధాన్యం, కరువురాక్షసికి గురి అవుతున్న రైతాంగం బయటకులాగటం, తమ కుటుంబం జీవించేందుకుగాను కౌలుభూముల పంటలలో ఎక్కువ భాగం కోరటం, ఘోరాపరాధములయాయి.

పశ్చిమ బెంగాలులో కమ్యూనిస్టుపార్టీ నిషేధించబడింది. బహిరంగ విచారణ జరిపే కనీస ప్రాథమికహక్కు తృణీకరించబడ్డాయి. ఏ పత్రికనైనా తమ యిచ్ఛానుసారం అణగద్రొక్కేందుకు ప్రభుత్వాలు ప్రత్యేకాధికారములు తమ గుప్పెట్లో పెట్టుకొన్నాయి. ప్రభుత్వానికి దాసోహంచేసే పత్రికలను మినహాయించితే పత్రికా స్వాతంత్రం మృగ్యం. మద్రాసు, సి. పి. రాష్ట్ర ప్రభుత్వాలు డిటెన్యూలకు హెబియస్ కార్పస్ హక్కును కూడ తొలగించాయి. రాజకీయ ఖైదీల దీర్ఘపోరాట ఫలితంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుంచి పొందిన హక్కులను కాంగ్రెసు ప్రభుత్వము తొలగించింది. సామాన్య నేరస్తులకన్న యీ రాజకీయ ఖైదీలు హీనంగా చూడబడుతున్నారు. అనుమానాస్పదమైన పరిస్థితుల్లో రాజకీయ ఖైదీలు జైళ్ళలో చనిపోయారు.

కమ్యూనిస్టు దౌర్జన్యాలను అరికట్టేందుకు యీ నిర్బంధవిధానం అవలంభించవలసి వచ్చినదని చెప్పే ప్రభుత్వపు సాకు, సర్వాబద్ధమని, పచ్చి మోసమని యీ కమిటీ విశ్వసించుతోంది. విచారణ లేకుండా నిర్ణయించబడిన ట్రేడు యూనియన్, రైతువర్కర్లలో పెక్కమంది కమ్యూనిస్టుపార్టీకి సంబంధంలేనివారు, యితర అతివాద పార్టీలకు, ఏపార్టీకి చెందనివారు వున్నారనే విషయం పైఅభిప్రాయాన్ని రుజువుచేస్తున్నది. బొంబాయి ఒరిస్సాలలో కాంగ్రెసు ఎం. ఎల్. ఎ, లు ప్రముఖ కాంగ్రెసు వర్కర్లు డిటైన్ చెయ్యబడ్డారు. కమ్యూనిస్టులచేగాని మరెవరో యితరులచే గాని, నడపబడిన ప్రజాపోరాటాలను తీవ్ర నిర్బంధాలకు గురిచేస్తున్నారు. ప్రజాసామాన్యంకు వ్యతిరేకంగా జరుపు ప్రభుత్వ దాడి నిజవుద్దేశ్యాన్ని కప్పిపుచ్చేందుకు "కమ్యూనిస్టు దౌర్జన్యం" అనేసాకు చూపబడుతోంది. పెట్టుబడిదారుల ధనిక భూస్వాముల వ్యాపారస్తుల క్షేమాలకు అనుగుణ్యంగా అవలంబించుతున్న ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా పెరుగుతున్న ప్రజల అసహనాన్ని, ఫాసిస్టు నిర్బంధాలద్వారా అణచే పాలసీకి ప్రభుత్వం పూనుకొన్నదని యీ కమిటీ నమ్ముచున్నది. ఈ పాలసీల ఫలితంగా దుర్భరమవుతున్న పరిస్థితులను, కరువును ఎదుర్కోవాలనే ప్రజల దృఢనిశ్చయాన్ని నాశనంచెయ్యాలని ప్రభుత్వం యీ ఫాసిస్టు విధానం అవలంబించింది. పరిశ్రమలను వెనువెంటనే జాతీయం చేయకుండా పది సంవత్సరముల వరకు వాయిదా వేయటంద్వారా ప్రజలను దోచుకునేందుకు పెట్టుబడిదారుల అధికారంలో, దేశ ఆర్థిక జీవితానికి కీలకాలయిన పరిశ్రమలు వుంచబడినాయి. నష్టపరిహారం లేకుండా జమీందారీ విధానం రద్దుచేయుట, దున్నేవానికి భూమి యివ్వటం, తిరస్కరించటం అంటే దుర్భర దారిద్ర్యానికి గురి అవుతున్న భారత రైతాంగము జీవితపరిస్థితులు బాగుపర్చుటకు తిరస్కరించటమన్నమాట. కంట్రోలు రద్దు ఫలితంగా తిండి, గుడ్డ మొదలైన జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. కంట్రోలు రద్దు ఫలితంగా దేశంలోని పెట్టుబడిదారుల "సామాన్య అధికలాభాలు" మించి అనేక కోట్లరూపాయిలతో తమజేబులు నింపుకుంటున్నారు. అదే సమయంలో కష్టజీవులు కడు దుర్భర కష్టనష్టాలకు గురి అయ్యారు. ఒక ప్రక్క ధనవంతులు సుందరభవనాలు సినిమాహాలులు నిర్మించుకొంటున్నారు. మరోప్రక్క ఇండ్లులేని లక్షలాది బీదప్రజలకు యిండ్లు కట్టుటకు భవన నిర్మాణ సామాగ్రిలేదని రాష్ట్ర ప్రభుత్వాలు కుంటివాదన చెప్తున్నాయి. ఈ పంథా సామాన్య మానవుడు తమ అస్థిత్వాన్ని కాపాడుకునేందుకు పోరాటం తప్ప గత్యంతరం లేదని గుర్తించేటట్లు ప్రభుత్వ పాలసీలు చేస్తున్నాయి.

తీవ్రతర మవుతున్న ఆర్థిక సంక్షోభం ప్రభుత్వయీపంథా విద్యార్థులనుకూడ విపరీత కష్టాలకు గురిచేస్తున్నాయి. ధరలు పెరుగుదల ఫలితంగా సంభవించిన కష్టాలు మధ్యతరగతి కుటుంబాలతోపాటు విద్యార్థులు ఎదుర్కోవలసి వచ్చింది. సంసారభారంకు అదనంగా టెక్స్టుపుస్తకాల ధరల పెరుగుదల జీతాల, పరీక్షఫీజుల పెంపుదల పట్టణాలలో వసతి సౌకర్యాలు మొదలైన పరిస్థితులు అనేకవేల మధ్యతరగతి బిడ్డలకు విద్య అందుబాటులో లేకుండ, విద్యకుస్వస్థి చెప్పవలసివచ్చింది. పశ్చిమపంజాబు, సింధు, తూర్పుబెంగాలు కాందిశీక విద్యార్థులలో

(మిగతా 16వ పేజీలో)

ప్రెస్ న్యూస్

ది 16-7-48 న ముదినేపల్లి సబ్ఇన్స్పెక్టరు కొంతమంది కానిస్టేబుల్సు సాయంతో వచ్చి వడాలి గ్రామ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మారగాని రామలింగంగారిని అరెస్టు చేశారు.

పెద కామనపూడి కానుకొల్లు గ్రామాల పైకూడా దాడిచేసి కుంకర వెంకటరత్నం (బోర్డుస్కూలు మాస్టరు) వల్లభనేని భోగయ్యగారలను అరెస్టుచేసి ముదినేపల్లి తీసుకువెళ్లి తీవ్రంగా లాఠీచార్జీచేసి విడిచిపెట్టారు.

లారీలకు కళ్లులేవు

16-7-48 రాత్రి 12 గం॥ లకు దంపూరు గ్రామంలో సమ్మె జరుగుచుండగా బహిరంగ సభ ఏర్పాటు చేసినారు. ఆ సభకువెళ్లి మాట్లాడుచుండగా కామ్రేడ్ ఏటూరుదశరధ రామయ్యను (తాలూకా కమ్యూనిస్టు పార్టీ మెంబరు, రైతుసంఘ కార్యదర్శి) వారంటు చూపకుండానే అరెస్టుచేసి రాజమండ్రిజైలుకు డిటెన్యూ తీసుకొని వెళ్లినారు.

నందిగామతాలూకాలో నిర్బంధవిధానం

దాడిచేసిన గ్రామాలు (1) వీరులపాడు, (2) చెరువుకొమ్ముపాలెం, (3) పెద్దవరం, (4) కంచల, (5) కమ్మవారిపాలెం, (6) వత్సవాయి, (7) దబ్బాకుపల్లి, (8) ఇందుగపల్లి 1, 2, 3 గ్రామాలు మూడు చుట్టుముట్టి ప్రజలందరిని వరసబెట్టి కొట్టారు.

దెబ్బలుతిన్నవారు 1, 2, 3 గ్రామాలలో మొత్తం పురుషులు 1000
చెర్వుకొమ్ముపాలెంలో స్త్రీలను-
10 మందిని కొట్టారు.

అరెస్టు చేయబడినవారి సంఖ్య

ముచ్చింతాల 1	పల్లగిరి 1
జగ్గయ్యపేట 3	కాకరవాయి 1
శనగపాడు 1	వీరులపాడు 45
చెర్వుకొమ్ముపాలెం, పెద్దవరం } 45	కంచల 11
	కమ్మవారిపాలెం 4
వత్సవాయి 22	దబ్బాకుపల్లి 18
	మొత్తం 165

వీరిలో స్త్రీలు 18
వీరులపాడు 17 }
వత్సవాయి 1 }

డిటెయిన్ చేయబడినవారు 5
కమ్మవారిపాలెం 4 }
ముచ్చింతాల 1 }

మిగతావారంతా విడుదల చేయబడ్డారు.

వీరులపాడు 144 సెక్షను ధిక్కరించి మీటింగులు పెట్టారని 15 మంది స్త్రీలు, 15 మంది పురుషులు మొత్తం 30 మందిమీద కేసు పెట్టారు.

చెర్వుకొమ్ముపాలెం వాళ్ళపైకూడా కేసు పెట్టారు.

పోలీసు క్యాంపులు

దాడి అనంతరం వీరులపాడులో 20 రోజులు క్యాంపుపెట్టి ప్రజలను బీభత్సపరచి రోజుకు 1, 2 రని పట్టుకొని విపరీతంగా కొట్టి హింసించారు.

అధికారానికి

చెర్వుకొమ్ముపాలెం, కమ్మవారిపాలెం గ్రామాలలో రక్షణకంటూ 2 పోలీసులను గ్రామంలో వుంచి మన వర్కర్లను పట్టుకొన ప్రయత్నించారు.

(1) వీరులపాడు (2) కమ్మవారిపాలెం (3) చెర్వుకొమ్ముపాలెం గ్రామాలలో పట్టించేందుకు స్థానికంగా రౌడీముఠాలు తయారైనవి.

రెంటపాళ్ళ (సత్తెనపల్లితాలూకా) లో

రహస్య కమ్యూనిస్టుల చరాస్థి జప్తు

(విలేఖరి)

సత్తెనపల్లి, జులై 17

14 వ తేదీ ఆరుగురు పోలీసులు - రైటరు రెంటపాళ్ళ వచ్చారు. కేసులో ముద్దాయిలుగా వుండి రహస్య కార్యకలాపాల్లో కొనసాగిస్తున్నారనే నెపంతో, కోర్టుకు హాజరు కానందులకు శ్రీ ముక్కపాటి బ్రహ్మయ్యగారింటికి వచ్చి యింట్లోవున్న ధాన్యం, జొన్నలు కందులు, శనగలు, మిరపకాయలు వగైరాలు- 2 కడవలు, బిందెలు కళపరచుకున్నారు. శ్రీ మస్తాన్‌రావుగారింట్లో ప్రవేశించి వడ్లు, జొన్నలు, తప్పేలాలు మంచం వశం చేసుకున్నారు. పశువులున్నవా? అని దర్యాప్తు చేశారు. కర్ణము, మునసబుల యిళ్ళకు చేర్చుటకు బండి గానీ, వ్యవసాయకూలీలుగాని దొరకలేదు. మాదిగల యిండ్లలో తప్పేట్లు లేనందున టంకు వేయలేదు. "మాది జాయింటు కుటుంబం, యింట్లోవన్నీ తీసుకెళ్ళితే ఎలా? అని మస్తాన్‌రావుగారి సోదరులు అడ్డుకుంటే "యిది మా డ్యూటీ యిట్లా నిర్బంధిస్తే నేగాని పట్టి హాజరు పెట్టరు" అని దబాయించి పొయ్యారు.

గుంటూరు జిల్లా
నైజాం సరిహద్దు ప్రాంతాన
"రక్షణ ఏర్పాట్ల పేరుతో"

అరెస్టులు, లాఠీఛార్జీలు; రాకపోకలు బంద్

(విలేఖరి) 16-7-48

నిరంకుశనైజాంలో యధాతథపు ఒడంబడికలు చేసుకున్న యూనియన్ ప్రభుత్వం సరిహద్దు రక్షణకు రిజర్వును కాపలాపెట్టింది.

చెవులు లేవు

ఆర్థిక నిర్బంధం అమలుచేశామంటున్నది. ఆచరణలో యివన్నీ ప్రజలను ప్రజావాలంటీర్లను అణచటానికేనని, యిటీవల జరిగిన నిర్బంధ చర్యలు ఋజువు చేస్తున్నాయి.

రామాపురంలో లాఠీఛార్జి

7-7-48వ తేదీన గురజాల సర్కిల్, బార్డర్ సబ్‌యిన్స్పెక్టరు, పొందుగల రిజర్వు రామాపురం వెళ్లి తెలునాముల బస్వయ్యను నైజాం కాందిశీకుడుగా వచ్చిన కంభంపాటి సుబ్బయ్యను ఇంకా ముగ్గురను 70 ఏండ్ల

(మిగతా 14వ పేజీలో)

డిటెన్యూల నిరాహార దీక్ష?

శ్రీ ఎ. కె. గోపాలన్‌గారిని (కమ్యూనిష్టు నాయకుడు) రాజమండ్రిజైలులో డిటెన్యూగా తీసుకవచ్చినప్పటికీ, ఇతరులలో కలపకుండా ప్రత్యేక గదిలో (సింగిల్ సెల్) నిర్బంధించారు. దానికి నిరసనగా శ్రీ గోపాలన్‌గారు 25 వ తేదీనుంచి నిరాహారదీక్ష బూనారు. వీరికి సానుభూతిగా రాజమండ్రి జైలులోని రాజకీయ ఖైదీలందరూ ఆగష్టు 2 నుంచి నిరాహారదీక్ష బూనినట్లు రూఢిగా తెలుస్తోంది.

తెలంగాణా కోయ ప్రజలలో నూతన చైతన్యం

★

పాల్వంచలో గోదావరీతీరాన 120 కోయ గ్రామాలను ఈవరకు కాంగ్రెసువాదులు స్వతంత్ర రిపబ్లికులుగా ప్రకటించారు. చుట్టూకొండలు బ్రహ్మాండమైన అడవిప్రాంతం ఎటుచూచినా 50 మైళ్ళగల ప్రదేశం. 10 వేల జనాభా: కాని నైజాం మిలటరీ దాడిచేసి కోయగ్రామాలనెన్నిటినో తగులబెట్టారు. కొంతమంది కోయప్రజల్ని కాల్చివేశారు. కాంగ్రెసు నాయకులు శత్రువును తగినరీతిఎదుర్కొనక, పనిచేయక ఆ ప్రాంతాన్ని వదలి పారిపోయారు. అంతేగాక కాంగ్రెసు రాజ్యం వచ్చిందని, పాత గ్రామాలుండకూడదని, నైజాం మిలటరీ కాల్చివేయగా మిగిలిన గ్రామాలనుకూడా కాల్చివేశారు. లంచాలకు మరిగి కోయ ప్రజలమీద దౌర్జన్యం చేయటం, స్త్రీలమీద చెయ్యివేయటంకూడా జరిగింది. దీనితో కోయ ప్రజలకు వారంటే అసహ్యం కలిగింది. లేంనూరు ప్రాంతాన ఆంధ్రమహాసభ గెరిల్లాదళం భూములు పంచుతూయుండటంవలన కోయ వాలంటీర్లు వారివద్దకువచ్చి వారి ప్రాంతానికి తీసుకొని పోయారు. ప్రజలంతా ఆంధ్రమహాసభ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన సంఘటిత పడసాగారు.

అపటి పొలమంతా పాల్వంచ జమీందారునిది. కోయప్రజానీకం పంచుకొని సాగుచేసుకుంటున్నారు. మామిడితోటలు స్వాధీనంచేసుకొని వారి జీవితంలో మొదటిసారి మామిడికాయలు తినగలిగారు. నీటికి యిబ్బందిగా యున్నప్పటికి తమ బిడ్డలకు స్నానం చేయించటానికి పూనుకుంటున్నారు. స్త్రీలను వారికిష్టం లేకపోయినా బలవంతంగా లాక్కొనిపోయి వివాహమాడేపద్ధతి మానుకొని స్త్రీలయిష్టము మీదనే పెండ్లికి తయారు అవుతున్నారు. గెరిల్లా దళాలలో 120మంది చేరి శిక్షణ పొందారు. ఇట్లా కోయప్రజలలో సాంఘిక చైతన్యంతీసుకొని వస్తున్నారు. పాల్వంచలో నిజంగా ప్రజారాజ్యం ఏర్పరుచబడింది.

దానిని అణచివేయడానికి 1000 మంది మిలటరీ 15 రోజులు వరుసగా దాడిచేసింది ప్రజలుగాని, దళసభ్యులుగాని వారి చేతులలో చిక్కలేదు. కోయప్రజాసైన్యందారులుపొంచిబాణాలతోను, తుపాకులతోను 8 మంది మిలటరీ వాళ్ళను చంపారు. ముత్యాలు అనే కోయదళనాయకుడు గుండుదెబ్బవల్ల చనిపోయాడు. 6గురు కోయప్రజలను మిలటరీ చంపింది. ప్రజలను భయపెట్టడానికి వారిని చెట్టుకు వ్రేలాడగట్టింది.

పొన్నెకల్లుపై 10 పోలీసు దాడులు

మద్రాసు ప్రభుత్వ "రామరాజ్యం"లో పోలీసుల నిర్బంధాలను వెల్లడ చేసేందుకు పొన్నెకల్లు (గుంటూరు తాలూకా) పై జరిపిన దాడులు మచ్చుతునకగావుంది. 19–5–48 నుంచి 10–7–48 లోపల (రెండుమాసాలు) పొన్నెకల్లు గ్రామంపై 10 సార్లు పోలీసు దాడులు జరపబడినాయి. "కొండనుత్రవ్వి ఎలుకను బట్టినట్లు," మందుగుండు సామాగ్రి వున్నదని అనుమానించి పోలీసులు, ఏమీ దొరకనందున నిరాశచెంది, గ్రామంలోని యువకులను, కార్మికులను 26మందిని అరెస్టుచేసి 107 సెక్షన్ క్రింద ఒకకేసు, 147, 148, 149 సెక్షనుల క్రింద మరొకకేసు బనాయించారు. మొత్తం దాడులలో 60 మంది రిజర్వు 64 పోలీసులు, 1[illegible]5లోంది హోమ్‌గార్డులు పోతున్నారు. 78 యిళ్ళను, 25 వాములను సోదాచేసి వుత్తచేతులతో తిరిగివెళ్ళారు. 9-7-48 దాడిలో ఒకయింటిపాలేరును కొట్టగా, అతను పెద్దగా అరిచేటప్పటికి, అరవకద్దని పోలీసులు యితనిని బ్రతిమాలారు.

సబ్‌జైల్లో, భోజనం అధ్వాన్నంగా వుండటంచే గుంటూరు సబ్‌జైల్లో 45 మంది రెండు రోజులు నిరహార దీక్ష పూనారు. జైలు సూపరింటెండువద్ద హాజరపెట్టమని, ఖైదీలు వార్డర్లను అడిగినప్పటికి తరస్కరించారు.

— హెచ్చరిక —

ఆర్థికంగా నవయుగ పరిస్థితి హీనంగావుంది. క్రిందటినెల 500 రూ॥ల బాకీలు మాత్రమే వసూలయ్యాయి. ఏజంట్లందరూ డబ్బుచెల్లించలేదు. వారు డబ్బు చెల్లిస్తేనే పత్రిక నడపడమనే పరిస్థితిలోవుంది కాబట్టి యేజంట్లందరూ వెంటనే యీ హెచ్చరికను పాటించి డబ్బు పంపాలని కోరుతున్నాం. యేజెన్సీలు సరిగాపని చేయకపోవడంవలన నవయుగ ఎక్కువమంది పాఠకులకు చేరుటలేదు. కాబట్టి పాఠకులకు తామేగాకుండా యితరులుకూడ చందాలు కట్టేటట్లు చెయ్యమని విజ్ఞప్తి చేస్తున్నాం.

— మేనేజరు

నేడు వార్తాపత్రికలన్నీ మలయా వార్తలను ప్రముఖంగాను, పెద్ద శీర్షికలతోను ముద్రిస్తున్నాయి. సామ్రాజ్యవాదుల వార్తాసంస్థ రాయిటర్, యదార్థ విషయాలను కప్పిపెట్టి నేటి మలయాలోని సంఘటనలను దౌర్జన్యవాదుల, దోపిడీదారుల

రబ్బరు, తుత్తినాగం, లక్క మున్నగువాటి ఉత్పత్తిలో ప్రపంచంలో అగ్రస్థాన మాక్రమిస్తుంది. సంవత్సరాల నుండి బ్రిటిష్ పెట్టుబడిదారులు యీ సంపదలను తమ లాభాలకు దోచుకొంటూన్నారు. మలయా ప్రజలను నిరుపేదలక్రింద మార్చి దోపిడిని

మార్చి - ప్రజాపుద్యమాలను నిర్బంధంలో అణచుటలో చాలకాలం కృతకృత్యులయారు. సామ్రాజ్యవాదుల యీ నీచపంథాను కొనసాగించుకొనుటకు మలయా ప్రజల దోపిడీలో వారితో భాగస్వాములైన ఇండియా, చైనా పెట్టుబడి

విజృంభించిన నూతన యిక నిర్బంధంలో ... హక్కులిచ్చి యింతవ... లేక క్యాంపులోనున్న దారిద్ర్యాన్ని తామాక... వృద్ధినొందుచున్న కా...

లారీలు తుపాకులు ఉరికంబాల

దస్యులుగా చిత్రిస్తుంది. అయినా, ప్రజలు రాయిటర్ వార్తలనుండిగూడ ప్రక్క ప్రక్కన దొర్లినచే యదార్థ విషయాలను గుర్తిస్తున్నారు. నేడు సామ్రాజ్యవాదులు వారి వార్తాసంస్థలు దోపిళ్ళ క్రింద, దౌర్జన్యం క్రింద చిత్రిస్తున్న మలయా ఘటనల వెనుకనున్న యదార్థ విషయా లేమిటి?



మలయాసంపద - దోపిడి

మలయా వైశాల్యంలో చిన్న దేశమైనా అతి సారవంతమైన, సౌభాగ్యవంతమైన భూమి. ప్రపంచానికి అవశ్యవసరమైన

కొనసాగిస్తున్నారు. ఇందుచేత హెచ్చు మంది నేడు మలయాలో నిరుపేదలైన కార్మికులు, తమ దోపిడికి తోడ్పడుటకని చైనా, ఇండియాలనుండి కార్మికులుగా దిగుమతి చేయబడినారు.

ఇంతేకాదు. బ్రిటిష్ సామ్రాజ్యరక్షణ వ్యూహంలో మలయా అతి కీలకస్థానాన్ని ఆక్రమిస్తుంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ ఆగ్నేయ ఆసియా దేశాల దోపిడికి దూరప్రాంత్యం లోని తమ పెత్తనాన్ని బలపర్చుకొనుటకు మలయాను కేంద్రంగా జేసి, సింగపూర్ మున్నగు ప్రముఖ నావికా, సైనికా కేంద్రాలను నిర్మించారు. మలయాలోని వివిధజాతుల జీవనం విభజించి పాలించుటనునే సామ్రాజ్యవాదుల రాజనీతిని అమలు జరుపుటకు చక్కని వీలు నిచ్చింది. మలయా ప్రజలలో స్వతంత్రతృష్ణ బలపడిన కొలది సామ్రాజ్యవాదులు జాతిద్వేషాలను రెచ్చగొట్టి, ప్రజల స్వాతంత్ర్యోద్యమాలను ; జాత్య కలహాలలోనికి

దార్లుగూడ వారితో లాలూచీ అయ్యారు.

యుద్ధకాలంలో ప్రజలను వారిదిక్కుకు వదలి సామ్రాజ్యవాదులు దేశాన్ని వదలి హుడాయించడం; తర్వాత ఏర్పడిన జపాన్ పరిపాలన; ఆ కాలంలోని దుర్భరజీవితం; ప్రజలలో నూతన చైతన్యాన్ని అభివృద్ధి పర్చింది. జపాను ఆక్రమితకాలంలోనే ప్రజలలో స్వతంత్రతృష్ణ బలపడి ఫాసిస్టులను ఆయుధాలతో ప్రతిఘటించ ప్రారంభించారు. యుద్ధకాలంలో ఆక్రమితదేశాలను స్వతంత్రదేశాలక్రింద ప్రకటిస్తామన్న మిత్రరాజ్యాల అట్లాంటిక్ ప్రణాళిక, జపాను ఓటమి ప్రజలలో రగులుతున్న యీ చైతన్యాన్ని మరింత బలపర్చాయి. కాని యుద్ధానంతరం బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వెనకటి వాగ్దానాలను ప్రక్కనబెట్టి, సైనిక సాయంతో మలయాలో తమ దోపిడిని కొనసాగించ ప్రారంభించారు. సామ్రాజ్యవాదులు మలయా సిరిసంపదలను దోచుకొనే ఆదుర్దాతో యుద్ధానంతరం మలయాదేశ ప్రజల నెదుర్కొన్న ఒక్క సమస్యనుగూడ పరిష్కరించుటకు బాధపడలేదు యుద్ధానంతరం మలయా ప్రజల స్థితి మరీ దుర్భరమవ్వ ప్రారంభించింది. ఈ పరిస్థితులన్నింటిలో యుద్ధానంతరం దేశంలో సామ్రాజ్య వ్యతిరేక ఉద్యమం బ్రహ్మాండంగా బలపడింది. సామ్రాజ్యవాదుల దోపిడికి తోడ్పడిన జాతిద్వేషాలు జాతి కలహాలు క్రమంగా మటుమాయమవ్వ ప్రారంభమయ్యాయి. వాటి స్థానములో కార్మికపోరాటాలు దేశాన్ని ముంచెత్తాయి.

సామ్రాజ్యవాదుల కుట్ర

సామ్రాజ్యవాదులు యుద్ధానంతరం

లను చావుదెబ్బ గొ... ఈ దృష్టితోనే భా... "స్వతంత్రం" ప్రసాది... గూడ సామ్రాజ్యవాద... గాన్ని" తయారుజేశా... పరిపాలన నెలకొల్ప... నలు జేశారు. కాని మలయా ప్రజలనుంచ...

సామ్రాజ్యవాదుల ఓడించుటకు మలయ... ఐక్యత సాధించారు. అన్ని మలయా జాతీ... కార్మిక, యువ...

ఐక్యపర్చిన మలయా ...చరణ సంస్థ ఐక్యమం... నిర్మించుకొన్నారు. ...వలస రాజ్యాంగానికి అక్టోబరులో ఒకరో... సమ్మెను దిగ్విజయాం... తమ ప్రజాబలాని... సామ్రాజ్యవాదులు

* రచ...

కరుణా...

తనుగూడ ప్...ంచక... సాయంతో వలసర... జరుపవూనుకొన్నారు. ఐక్యసంఘటన యీ ...

స్వాతంత్ర్య తృష్ణను
ణచలేమని, కొన్ని
రదాకా తమకు వ్యతి
జాతీయ పెట్టుబడి
క్షించి, రోజురోజుకు
ర్మిక, కర్షక ఉద్యమా

రించమని పిలుపిచ్చింది. నూటికి 94 మంది ఎన్నికలను బహిష్కరించారు. మలయా ప్రజలు సామ్రాజ్యవాద పరిష్కార మార్గానికి తమ వ్యతిరేకతను, ప్రజాస్వామిక మలయానిర్మాణానికి తమ సంసిద్ధతను తద్వారా స్పష్టపర్చారు.

సామ్రాజ్యవాదులను బలపర్చుతూ, ప్రజాపోరాటాన్ని అనేక నిందల పాల్జేసే "ఆంద్రూరాత్" (పెట్టుబడిదార్ల పత్రికా విలేఖరి) గూడ నగ్నసత్యాన్ని అంగీకరించక తప్పలేదు.

"ఇచ్చట (మలయా) బియ్యపుధర మరి యేయితర ప్రాంతముకన్న అత్యధికముగా నుంది. తమ వేతనాలను అధికం జేసుకోవాలనెడి కార్మికుల ప్రయత్నాలను అధికారులు తీవ్రంగా వ్యతిరేకించారు. వేతనాలపై బయలుదేరిన సంఘర్షణలు తీవ్రతరమైన, దీర్ఘకాలమైన సమ్మెల స్వరూపాన్ని తీసుకొన్నాయి. రాజీజరిగినపిమ్మటగూడ కార్మికులను శిక్షించడం అతితరుచుగా జరుగుతుంది."



ఉన్న నిరంకుశ అధికారాలు చాలవన్నట్లు అనేక ఎమర్జన్సీ చట్టాలను ప్రయోగించారు. ఆయుధాలుంటే కాల్చిచంపవచ్చని లేక మరణశిక్ష విధించవచ్చునన్నాయి. "ప్రజల పౌరసత్వహక్కులు ప్రశాంతంగా ప్రక్కకుతాత్కాలికంగానైనా నెట్టివేయబడినాయి." అని ఆంద్రూరాత్ చెప్పుకొన్నాడు. నేడు కుమింగ్‌టాంగ్ చైనా ఫాసిస్టులతో ప్రజాఉద్యమాలపై జరుపబడుతున్న దారుణహత్యాకాండ యిచ్చటగూడ ప్రారంభించారు. ఆగ్నేయ ఆసియాదేశాల 'బ్రిటిష్ కమిషనర్ జనరల్' 'మాగ్డోనాల్డ్' "విప్లవవాదులయొక్క మొత్తం జీవితకాలం కొన్నిరోజుల ప్రమాణంలోకి తీసుకొనిరాబడును" అన్న ప్రకటనే - నేటి మలయాలోని సామ్రాజ్యవాదుల పైశాచిక చర్యల స్పష్టపర్చుతుంది. ప్రజాబలంతో ముందుకు పోతున్న ప్రజావుద్యమాన్ని ఎదిరించుటకు మరి ఏ మార్గంలేక, ప్రజలను నిర్బంధముతో, హత్యలతో లొంగదీయాలని సామ్రాజ్యవాదులు యీ బాటను త్రొక్కారు.

...గా అడ్డంకి

...గాలని ప్లానువేశారు.
...కతదేశానికి, బర్మాకు
...ించినట్లే. మలయాకు
...లు "నూతనరాజ్యాం
...రు. తద్వారాస్వయం
...బడుతుందని ప్రకట
వీరి యీ కుట్రలు
పనిచేయలేదు.

యీ కుట్రలను
ప్రజలు తమలో
'పుటీరా (Putera)
...మసంఘ; ఇంతవరకీ
...ధ్యతరగతి ప్రజలను

ఈ ప్రజా ఐక్యతకు కీలకంగా పనిజేస్తున్న కార్మికోద్యమాన్ని విచ్ఛిన్నంజేయుటకు బ్రిటన్‌నుండి లేబరుప్రభుత్వం కార్మికోద్యమ విచ్ఛిన్నానికి తన ఏజంట్లను పంపింది. మలయా కార్మికోద్యమాన్ని చీల్చ సామ్రాజ్యవాదులు జేసినప్రయత్నాలన్నీ పుటుకలోనే పురుడు కొట్టినట్లయినాయి.

ఆర్థిక దుస్థితి

ఒకప్రక్క బ్రిటిష్ అధికారులు రాజ్యాంగ ప్రణాళికల పేరుతో తమ దోపిడీని కొనసాగించుటకు కుట్రలుజరుపుతు న్నేయున్నారు; రెండవప్రక్క దేశంలో ప్రజల ఆర్థికదుస్థితి శ్రుతిమించి రాగాన బడుతూవచ్చింది. ఆహారధాన్యాలయొక్క ధరలు 5 రెట్లు పెరిగాయి. కార్మికుల వేతనాలుమటుకు నూటికి 20 వంతునగూడ పెంచలేదు. పై పెచ్చు యుద్ధానికి పూర్వం సప్లయిజేసే రేషనులో మూడవవంతుమాత్రమే కార్మికులనుకందింపబడుతుంది. ఈ దుస్థితినుండి బయటపడుటకు మలయా ప్రజలు తమ పోరాటాలను, దేశవ్యాపిత సమ్మెల స్వరూపంలో ప్రారంభించారు. రబ్బరు తోటల అధికారులు, ఇతర గనుల కంపెనీలు కార్మికుల జీతాలనభివృద్ధిజేయ తిరస్కరించారు. దీనితో మలయాప్రజలకు ఆకలితో మాడిచచ్చుటో, లేక ఆయుధాలు చేతబూని తమహక్కులకొరకుపోరాటం సాగించుటో అన్న ప్రశ్న ముందుకొచ్చింది.

తీవ్ర నిర్బంధం

అధిక వేతనాలకొరకు ప్రారంభమయిన కార్మిక ఉద్యమాలను బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దారుణ నిర్బంధ చర్యలతో అణచ ప్రారంభించారు.

ఒక రబ్బరు వర్తకుని అతనినౌకరు జేసిన హత్యనుఅనువుగతీసుకొని బ్రిటిష్‌ప్రభుత్వం మలయాఅంతటా "అసాధారణ పరిస్థితు" లేర్పడ్డాయని ప్రకటించింది. కమ్యూనిస్టు దినపత్రికను నిషేధించి, పత్రికాసంపాదకుని, కొందరు జపాను వ్యతిరేక వాలంటీరు సంస్థ నాయకులను నిర్బంధించింది. మలయా కార్మికోద్యమాన్ని నిషేధించింది. ఆఫీసులను ప్రభుత్వం స్వాధీన పర్చుకొంది. ముఖ్యకార్యకర్తలకొరకు వేట ప్రారంభించింది. మలయా దేశానికి చైనా దేశీయుల రాకచేత ప్రమాదమేర్పడిందని - మలయా, చైనీయుల కలహాలు రెచ్చగొట్ట ప్రయత్నించింది.

మలయా ప్రజల వీరగర్జన

సంయుక్త కార్యా...
...ు ప్రజా ఐక్యతను
బ్రిటిష్ ప్రభుత్వ
వ్యతిరేకంగా గత
...జు దేశవ్యాపిత
...నడిపి, ఈ సంస్థలు
ప్రదర్శించాయి.
...యీ ప్రజావ్యతిరేక

న *

...కర్

...ర పశుబల
...జ్యాంగ ఎన్నికలు
మలయా ప్రజల
...న్నికలను బహిష్క...

ప్రజాసైన్యపు దెబ్బ

మలయా ప్రజల విప్లవశక్తి సామర్థ్యాలను అంచనా వేసుకొనుటలో మరియొకసారి సామ్రాజ్యవాదులు పొరబడ్డారు. ప్రజాసంఘటన నాయకత్వాన ప్రజలు విప్లవ ప్రతిఘటనకు తమకు దొరికిన ఆయుధాలు చేబట్టారు. ఈ విప్లవపోరాటంలో మలయా కార్మిక ఉద్యమం - దానికి నాయకులైన మలయా కమ్యూనిస్టులు

(మిగతా ప్రక్క పేజీలో)

(11 వ పేజీ తరువాయి)

...ముందున్నారు. పట్టణాలలోను, పల్లెలలోను నిరంకుశ అధికారాన్ని త్రోసివేయ ప్రారంభించారు. అనేక ప్రాంతాలలో ప్రజాసైన్యం గొరిల్లా యుద్ధాలను ప్రారంభించింది. వీరి చాకచక్యం ముందు సామ్రాజ్యవాదుల పశుబలం పనికిరాలేదు. చివరకు ప్రజలను భీతావహులను చేయుటలో గూడ జయప్రదమవలేక పోయారు. సామ్రాజ్యవాద సైన్యం కార్మికుల నివాసాలపైన, పల్లెలపైన దాడిచేస్తుంటే వారు గూడ పల్లెలను వదలి తమ సైన్యంతో పాటు ప్రతిఘటిస్తున్నారు.

"5 వేల సాయుధులైన గొరిల్లాలపై ప్రభుత్వం యీ సంఖ్యకు అనేక రెట్ల సంఖ్యతో పోలీసు పటాలాలను, విమాన దళాలను సైనికులను, నావికులను, సమీకరించింది. ఈ సమీకరణకు సహకారిగా నౌకాదళం కోస్తా రక్షిగాస్తుంది." అని "ఆండ్రూరాత్" హిందూపత్రికకు పంపిన వార్తలలో తెలియజేశారు. కాని సామ్రాజ్యవాదుల యీ బలాలు వారి రక్షణకు తోడ్పడలేదు. సామ్రాజ్యవాదులే పోరాటాల మొదటి దశలో విప్లవవాదులదే పైచేయి అయిందని అంగీకరించక తప్పలేదు. సామ్రాజ్యవాదుల పత్రిక "టైమ్సు" మలయాలో సామ్రాజ్యవాదులు "సైనికంగా పరాజయం పొందే అపాయం" అన్న శీర్షిక క్రింద ముఖ్య సంపాదకీయాన్ని గూడ వ్రాసింది.

ఆగ్నేయ ఆసియా సామ్రాజ్యవాద మిలిటరీ అధిపతి "జనరల్ బుచ్చర్" (కలకత్తా మతకలహాలను రెచ్చగొట్టిన ప్రబుద్ధుడు) మలయాలోని పరిస్థితులనుగూర్చి 24 జూలైన మలయా కౌన్సిల్‌లో మాట్లాడుతూ "తిరుగుబాటుదార్లు విముక్తి ప్రాంతాలను కొద్ది రోజులకు మించి నిల్పుకొన జాలరు" అని బుకాయించినా, మరియొక ప్రక్క ప్రజాసైన్యం సామ్రాజ్యవాదుల నుండి కొంత భూభాగాన్ని విముక్తి జేసిందని అంగీకరించక తప్పలేదు.

సామ్రాజ్యవాదులు ప్రజాబలాలముందు పొందుతున్న పరాజయాలను తట్టుకొనుటకు ఆస్ట్రేలియా, అమెరికాలనుండి ఆయుధాలను దించుతున్నారు. బ్రిటన్ నుండి ఈ ప్రజావిప్లవాన్ని రక్తంలో ముంచెత్తుటకని ప్రత్యేక సైన్యాలను మలయాకు సరఫరా చేస్తున్నారు. ఇదీ సామ్రాజ్యవాదుల మిలిటరీ కేంద్రములో — సామ్రాజ్యవాద వృద్ధి సంహారక నేటి ప్రజాబలాల చేతిలో పట్టిన దుస్థితి!' వీరి సైన్యాలు, ఆయుధాలు వీరిని రక్షించలేవు. చియాంగ్ కు, గ్రీసు ఫాసిస్టులకు అమెరికా ఆయుధాలు, సైన్యాలు సప్లయి జేసినా పట్టిన దుర్గతే నేడు మలయాలో, బ్రిటిష్ సామ్రాజ్యవాద సైన్యాలకు వారి ఏజంట్లుగా నేడు మలయాలో పనిజేస్తున్న భారత పెట్టుబడిదార్లకు, చెట్టియార్లకు పట్టక తప్పదు.

మన కర్తవ్యం

సామ్రాజ్యవాదులు, వారి పత్రికలు యీ మలయా ప్రజావుద్యమాన్ని "దోపిడిదార్లని" "అరాజకులని" ప్రచారం చేసి, కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొట్టి ప్రపంచప్రజల సానుభూతిని పొందకుండా యుండునట్లు జేయ ప్రయాసపడుతున్నారు. నేడు ప్రజలు ఈ ముసుగులలో పడే స్థితిలో లేరు. ఇప్పటికప్పుడే ఆస్ట్రేలియాలో నౌకా కార్మికులు మలయాకు ఆయుధాలు సరఫరా జేయరాదని తీర్మానించారు. విమాన కార్మికులను గూడ తమబాటను అనుసరించమని విజ్ఞప్తిజేశారు. సామ్రాజ్యవాదుల మాతృభూమి బ్రిటన్‌లోనే కమ్యూనిస్టుపార్టీ మలయా ప్రజావుద్యమాన్ని బలపర్చుతూ ఉద్యమాన్ని నడుపుతుంది.

భారతీయులుగా మలయాప్రజల ఉద్యమాన్ని బలపర్చవలసిన బాధ్యత మనపైనుంది. మలయా ప్రజాఉద్యమ విజయం ఆసియా దేశాలపై సామ్రాజ్యవాదుల పెత్తనానికి చావుదెబ్బ. భారతప్రజా ఉద్యమానికి నూతన ఉత్సాహాన్ని, శక్తిని యిస్తుంది. నేడు మలయాలో భారతీయ కార్మికుల త్యాగాలను, సామ్రాజ్యవాద వ్యతిరేకపోరాటాన్ని నిరసించి సామ్రాజ్యవాదుల ఏజంట్లుగా పనిచేయు భారతీయ పెట్టుబడిదార్ల విద్రోహచర్యలను నిరసించాలి. సామ్రాజ్యవాదులచేత మలయాలో ప్రజాఉద్యమాలకు వ్యతిరేకంగా వినియోగింపబడుతున్న గూర్ఖా పటాలాలను స్వదేశానికి తీసుకురమ్మని, భారత ప్రభుత్వం మలయాకువెళ్ళు బ్రిటిష్ ఆయుధాల, సైనిక సరఫరాలకు భారత విమానాశ్రయాల నౌకా కేంద్రాల ఉపయోగం నిషేధించమని ఆందోళనజేయాలి. ప్రపంచసామ్రాజ్యవ్యతిరేకపోరాటాన్ని బలపర్చుటకు మనం నేడు నెరవేర్చవలసిన కనీస కర్తవ్యమిది.

నిషేధింపబడినదా?

బెజవాడ, జూలై 26

బెజవాడ కొత్తపేటలో ఇద్దరు కమ్యూనిస్టులను హత్యచేయటం, పైగా హత్యాకారులని కమ్యూనిస్టులను అరెస్టుచేయడం జరిగిన తర్వాత హత్యకారులయిన గూండా రాజ్యం ఎక్కువయింది.

చట్టబద్ధం, నిషేధింపబడనటువంటి కమ్యూనిస్టు పార్టీ ఆఫీసును (కొత్తపేటలోనిది) గుండాలు పూర్వం ధ్వంసం చేస్తే దానిని తిరిగి బాగుచేసి ఎర్రజండాలు కట్టారు. దాంతో ప్రజానీకం ఎంతో ఉత్సాహంగా ఆరోడ్డువెంట తిరగడం మొదలెట్టారు. అంతకుపూర్వం అటు తిరగటంఅంటే గూండాలచేతుల్లోకి వెళ్ళడమే. యువకులు కార్మికులు తిరిగి ఆకాశపథాన ఉన్న తమజండానిచూచి మురిసిపోయారు. దీంతో గూండాలకి కన్నెర్ర అయి పోలీసులకు కమ్యూనిస్టులు పోట్లాటకు సిద్ధమవుతున్నారని తప్పుడు రిపోర్టు యిచ్చినట్లు తెలుస్తోంది. దాంతో పోలీసులు ఆఫీసుమీద దాడిచేసి 7 గురిని అరెస్టు చేసినట్లు అందులో ఎల్లారావు గార్ని తీవ్రంగా కొట్టారని తెలుస్తోంది.

తెలంగాణ ప్రజావిప్లవానికి స్టేట్ కాంగ్రెస్ ద్రోహం

225 సం॥లనుండి ప్రజానీకాన్ని కత్తుల బోనులోనుంచి చిత్రవధ గావిస్తూవుంది నైజాం ప్రభుత్వం. రసం పిండిన పిప్పిలా ప్రజలను తయారుచేసి, ప్రపంచములో కెల్ల నైజాం ధనికుడయ్యాడు. కని విని యెరుగని అమానుష పద్ధతులతో ప్రజలను చంపుతున్నాడు యెన్నాళ్ళని యీ చిత్రహింసలను సహించడం? చావో బ్రతుకో తేల్చుకోవాలని నిర్ణయించుకున్నారు తెలంగాణా ప్రజలు. నేటికి 2500 గ్రామాలలో నైజాం నాజీ ప్రభుత్వ యంత్రాన్ని కూలద్రోసి ప్రజాపాలన సాగిస్తున్నారు.

ఈ ప్రజావిప్లవాన్ని అణచడానికి వూహించ శక్యంగాని విధానం నైజాం అమలుపరుస్తున్నాడు. ప్రజలను సమూహాలుగా చిత్రవధ చేస్తున్నారు తెలంగాణా పల్లెలను నిలువునా నడివీధులలో చెరుస్తున్నారు స్తనాలు కోస్తున్నారు. మర్మస్థానాలలో కారం కొడ్తున్నారు. పసిపాపలను బయనెట్లతో పొడిచి చంపుతున్నారు హుజూర్‌నగర్, మిరియాలగూడెం—రెండు తాలూకాలలోనే 25 గ్రామాలు తగులబెట్టారు 1150 యిండ్లు కాలిపోయాయి. రు 12,55,000 లు ఆస్తి నష్టమయింది ఈ రెండు తాలూకాలలోని 25 లక్షల ఆస్తిని రజాకార్లు, పోలీసులు దోచుకున్నారు వందల కొలది మేకలను, గొర్రెలను ఎత్తుకపోయారు ప్రజల తిండిగింజలన్నీ దోచుకున్నారు. 53 మందిని కాల్చి చంపారు. వీరిలో 3 గురు స్త్రీలు 55 మంది స్త్రీలు చెరచబడ్డారు ప్రతి గ్రామములో లాఠీదెబ్బలకు గురియైనవారు 50 నుంచి 100 వరకు వుంటారు

కాని ఎన్నిచేసినా తెలంగాణ ప్రజాశక్తి నణచలేకపోయింది నాజీ నైజాం ప్రభుత్వం. ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీల నాయకత్వాన యే గ్రామాని కా గ్రామం గెరిల్లా దళాల నేర్పరచుకున్నారు. కొండల్లో, అడవుల్లో స్థావరాలు యేర్పరచుకున్నారు. ఎండనక, వాననక పోరాడుతున్నారు దొరికిన గోజును తింటున్నారు లేనినాడు పస్తులతో పోరాడుతున్నారు. శత్రువునుండి ఆయుధాలను గుంజుకుని తిరిగి ఆ ఆయుధాలతోనే శత్రువులను హతమారుస్తున్నారు. విరామం లేకుండా గెరిల్లాలు యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజానీకం ఒక్కుమ్మడిగా పోరాటంలో పాల్గొంటున్నారు.

ఈ రెండు తాలూకాలలోను - ప్రభుత్వ కేంద్రాలున్నవి రెండు గ్రామాలు - రజాకార్లు, పోలీసులు వున్న క్యాంపులు వున్నవి 15 తక్క మిగతా గ్రామాలన్నిటిలలోను ప్రభుత్వ యంత్రం నాశనం చేయబడింది. పోలీసులను రజాకార్లను

* రచన *

ఒక తెలంగాణ ప్రజాసేవకుడు

మొత్తం 80 మందిని హతమార్చారు గుండె నిబ్బరం చెడి పోలీసులు వారిలో వారినే కాల్చుకుంటున్నారు

ఈ రెండు తాలూకాలలోను ఏ గ్రామానికా గ్రామం వయోజన ఓటింగు పద్ధతిపై 250 గ్రామాల్లో ప్రజా ప్రభుత్వాలను నిర్మించుకున్నారు. నిజాం ఖానూన్‌లను (చట్టాలను) రద్దుచేశారు. "దున్నేవాడికే భూమి" అని నిర్ణయించారు జమిందార్లు జాగీర్దార్లు ఇతర ప్రజాకంటకుల భూములను ప్రజలు పంచుకున్నారు భూస్వాములకు 150 యకరాలకు మించిన భూమి వున్నప్పుడు అదనపు భూమి అంతా పేదలకు పంచారు. నాములు, వడ్డీల పేరుతో రైతుల భూములను కాజేసిన వారి నుండి తిరిగి భూములను రైతులకు యిప్పించుతున్నారు. న్యాయంగా చెల్లించవలసిన రుణాలకు వాయిదాపై పరిమితిని నిర్ణయించారు వ్యవసాయ కూలీలకు కనీస వేతనం, జీతగాండ్లకు జీవనభృతి నిర్ణయించబడింది. కూలీలు అడవులు బంజర్లు సాగుజేసి సాగుచేసుకుంటున్నారు సాంఘిక సంస్కరణలను ప్రవేశపెడుతున్నారు కుటుంబ తగాదాలనుండి ప్రజా సమస్యలవరకు గ్రామ ప్రజా ప్రభుత్వాలే పరిష్కరించుతున్నాయి. ప్రజా జీవితానికి నూతన రూపురేఖలు దిద్దుతున్నారు

ఈ విధంగా తెలంగాణ ప్రజలు ముందడుగు వేయడం దోపిడీవర్గాలకు ప్రాణసంకటమైంది. జాగీర్దారులు, దేశముఖులు మొదలైన ప్రజాకంటకులు రజాకార్ల క్యాంపులు చేరుకున్నారు కొందరు యూనియన్ ప్రాంతాలకు చేరి స్టేటు కాంగ్రెసులో చేరారు దాంతో స్టేటు కాంగ్రెసు ప్రజాపోరాటాలకు నీళ్ళు వదలింది. అభివృద్ధినిరోధకులు, దోపిడీవర్గాలు స్టేటు కాంగ్రెసును రక్షణ కవచంగా వుపయోగించుకుని ప్రజావిప్లవాన్ని అణచ పూనుకుంటున్నారు. ఏదో ఒక విధంగా- తామధికారంలోకి వస్తే రైతులను హతమార్చి భూములను తిరిగి దోపిడివర్గాల కట్టబెట్టాలని స్టేటు కాంగ్రెసు తహతహలాడుతోంది అందుకనే యూనియన్ - నైజాం ప్రభుత్వాలు ఎప్పుడు రాజీపడతారా అని ఢిల్లీకేసి మోర లెగబట్టి చూస్తున్నారు. ఈ లొంగుబాటుకు "బాధ్యతాయుత ప్రభుత్వమని" ముసుగు తగిలించి మోసగించ చూస్తున్నారు

నైజాం ప్రభుత్వాన్ని రూపుమాపే వుద్దేశాన్ని స్టేటు కాంగ్రెసు వదలివేసింది. స్టేటు కాంగ్రెసువారు ప్రజలనుండి లక్షలకొలది వసూలుచేసుకొని యూనియను గ్రామాలలో తిష్టవేశారు. కాంగ్రెసు దళాలు యీ ప్రాంతంలో యెక్కడైనా రజాకార్లపైన, ప్రజాశత్రువులపైన పోరాటం నడిపారేమో చెప్పమని స్టేటుకాంగ్రెసును సవాల్ చేస్తున్నాము. వారు జమీందారీ వర్గ దోపిడీ విధానాన్ని రద్దుచేసిన గ్రామమేదైనా వుందేమో చూపమని ప్రజలు అడుగుతున్నారు. దీని ఫలితంగా స్టేటు కాంగ్రెసు ప్రజలకు దూరమైంది. నేటి తెలంగాణా విప్లవ పోరాటాన్నణచడం ఆ నేడే కాంగ్రెసుకు ప్రధాన సమస్యఅయింది తామధికారంలోకి వచ్చేలోగానే యీ ప్రజాపోరాటాన్ని విచ్ఛిన్నంచేయ పూనుకున్నారు.

(మిగతా 14 వ పేజీలో)

నైజాంపై పోరాటం సాగిస్తున్న ప్రజలపైనే

(13వ పేజీ తరువాయి)

స్టేటుకాంగ్రెసు యుద్ధం ప్రకటించి తెలంగాణా ప్రజాపోరాటానికి వెన్నుపోటు పొడిచింది ఇక ప్రజలు ఒకవైపు నైజాం రజాకార్లతోను, మరొకవైపు కాంగ్రెసు రజాకార్లతోను పోరాడవలసి వస్తున్నది.

కాంగ్రెసు దళాలు మునగాల ఎస్టేట్‌లో మకాంపెట్టి నైజాం గ్రామప్రజలపై చేస్తున్న ఫాసిస్టు చర్యలుచూస్తే స్టేట్‌కాంగ్రెసు నిజస్వరూపం మరింత స్పష్టంగా కనబడుతుంది రజాకార్ల దాడికి భయభ్రాంతులైన కోతువారిగూడెం ప్రాంతాలకు చెందిన 5 గ్రామాల ప్రజలు తలదాచుకోడానికి మునగాలవెళ్ళితే స్టేట్ కాంగ్రెసుదళంవారిని అరెస్టుచేసి డబ్బు గుంజారు. డబ్బు యివ్వనివారిని మునగాల పోలీసుల కప్పగించుతున్నారు. ప్రతి కుటుంబము కాంగ్రెసుజండా కట్టాలనీ, ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు పార్టీలతో తెగతెంపులు చేసుకోవాలని నిర్బంధించుతున్నారు. వారివద్దనుండి నిర్బంధంగా చందాలు వసూలుచేశారు తెలంగాణ ప్రజలను నాజీనైజాంనుండి విముక్తిగావించుతున్న ప్రజాదళాలపై గానికుంట్లవద్ద కాంగ్రెసువాదులు దాడిచేశారు. జమీందారులు మొదలైన కౌంటకుల భూములనురైతులు పంచుకుని సేద్యంచేస్తుంటే అమీనాబాద్, అనంతగిరులవద్ద కాంగ్రెసు దళంవారిపైదాడి చేసింది. గ్రామకుంటవద్ద లంబాడితండాపై తుపాకులు పేల్చింది. స్టేట్‌కాంగ్రెస్ దళ దాడికి గురియైన గ్రామాలను, యీ క్రింద యిస్తున్నాం గాజులమల్కాపురం, అమీనాబాద్, చాదిళ్ళ, ముకుందాపురం, వెలిదిండ్ల, అనంతగిరి, వైకుంఠాపురం, భక్తళాపురం, గుంజలూరు మొదలైన గ్రామాలు స్టేట్ కాంగ్రెస్‌దళాల ఫాసిస్టు చర్యలకుగురియయ్యాయి.

ఏక్షణానికాక్షణానికి ప్రాణాలను లెక్కచెయ్యకుండా నాజీ ముష్కరులతో పోరాడుతున్న తెలంగాణా ప్రజల పోరాటానికి కాంగ్రెసు పేరుతో జరుగుచున్న అపచారాన్ని పైన వివరించాను. దోపిడీవర్గాలను అంతంచేసి, ప్రజా ప్రభుత్వాలను స్థాపించాలని మీరు కోరుతున్నారు స్టేట్ కాంగ్రెస్ యిందుకు లేనిపోని భ్రమలుపెట్టుకునితప్పుదారి త్రొక్కగూడదు అని పోరాటంసాగిస్తున్న ప్రజలతో చేతులుకలిపి గ్రామాలలో జాగీర్దారీ దోపిడీ వర్గాన్ని రూపుమాపటానికి, ప్రజా కంటకులైన రజాకార్లు పోలీసుల నరికట్టడంలో కాంగ్రెసు పేరు తగిలించుకున్న రౌడీమూకల నరికట్టడానికి ముందుకు వొచ్చి "నూతనప్రజాస్వామికం కొరకు" జరిగేపోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(8వ పేజీ తరువాయి)

ముసలిరైతును విపరీతంగా లాఠీఛార్జిచేశారు శరీరమంతా కదుములుకట్టినవి. "నైజాం కామ్రేడ్స్‌కు తోడ్పడమని, పార్టీతో సంబంధంలేదని" వ్రాయించుకున్నారు యీరిజర్వుగాడిలో గ్రామ కరణమున్నా, తాలూకా కాంగ్రెసు కార్యదర్శి బొజ్జా ఆదినారాయణ పాల్గొని గ్రామస్థుల నందరిని బూతు కూతలు కూశారు.

పులిచింతలో అరెస్టు

నైజాం వాలంటీర్లకు ఆశ్రమ మిస్తున్నారనే నెపంతో చిట్యాల పులిచింత గ్రామాల్లో భీభత్సం చేస్తున్నారు రోజు సత్తెనపల్లి ఎప్పుడు రమ్మంటే అప్పుడు హాజరౌతామని హామీతో పులిచింతవారిని 40 మందిని వానులోఎక్కించుకొని సుళ్ళూరుదాకా తెచ్చి వదలిపెట్టారు తర్వాత ముగ్గురును అరెస్టుచేశారు. యింకా తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కరపత్రాలున్నాయని అరెస్టు

బిట్రా కోదండం అనేఅతను అత్తగారి వూరు నైజాం నైజాంరేవుపోతున్న కోదండాన్ని 'కీసవరం' రేవుదగ్గర కమ్యూనిస్టుపార్టీ కరపత్రాలున్నవని అరెస్టుచేశారు. యీరోజుననే అచ్చంపేట జి. ముసలయ్యగారి యిల్లు సోదాచేశారు

రామాపురంలో ఫారెస్టు పంచాయితీ ఎన్నికల్లో రైతుసంఘ అభ్యర్థులు విజయమొందినప్పటినుంచి దీనిని రద్దుచేయుటకు ప్రజావ్యతిరేకులంతా కలసి విశ్వప్రయత్నాలు చేశారు. ఏకారణం లేకుండానే 'For Gorener' అనే హుకుంతో రద్దుచేస్తూ జారీచేశారు యిప్పుడు ఈ విధంగానే దాచేపల్లి (రైతుసంఘ ఆధ్వర్యాన నడుస్తున్నది) ఫారెస్టు పంచాయితీని న్యూమాదినెపాడును రద్దుచేసి యీ మూడును ఒక బ్లాకుగా గవర్నమెంటు వశపరచుకో చూస్తున్నది ప్రజాస్వామికంగా ఎన్నికలు జరిగిన యీ ఫారెస్టు పంచాయితీలను కమ్యూనిస్టు గుడ్డిద్వేషంతో ఏ కారణాలు చూపకుండానే ఒక్క కలంపోటుతో రద్దుచేసి రివిన్యూ యిన్‌స్పెక్టరుపరం చేస్తున్నారు

నలుగురు టీచరుతో రామాపురం స్కూలు ఎంతో అభివృద్ధిలో వుంది - యిన్‌స్పెక్షను రిపోర్టులన్నీ చాల బాగున్నవి. హెడ్‌మాస్టరుగారు. మానేజిమెంటు చూస్తున్న శ్రీ పరబ్రహ్మరాజును డిస్మిస్‌గా తీసుకెళ్ళారు 2, 3, అసిస్టెంట్లను మేనేజిమెంటు మార్చుతున్నారు అధికార్లు యిప్పటికి ఆరుమాసాలనుండి గ్రాంటుగూడాయిచ్చుటలేదు. ప్రజాద్రోహులుగావున్న కాంగ్రెసువాదుల రికమండేషన్ వున్నవారికే మేనేజిమెంటు మారుస్తారట. యీ విధంగా చక్కగా నిర్వహింపబడుతున్న స్కూలును రద్దుచేయుటకు పూనుకొంది ప్రభుత్వం.

ఆంధ్రమహాసభ వాలంటీర్లు సత్తెనపల్లి తాలూకా పులిచింత రేవున స్నానం చేస్తున్నారని రిజర్వుపోయి దళానికున్న తుపాకులు, ఆయుధాలను వశపరచుకొంది కాపలావున్న వాలంటీరును అరెస్టు చేశారు పల్నాడు తాలూకాలో తాళ్ళపల్లిరేవున స్టేటు కాంగ్రెసుదళం క్యాంపువేసి కొన్నాళ్ళనుండి యిక్కడే వుంటున్నారు గురజాల సర్కిల్ రిజర్వుతోపోయి రహస్యంగా దాచిన ఆయుధాలన్నిటిని (15 నాటుతుపాకులు, మూడు రైఫిల్సు, కత్తులు వగైరా) వశపరుచుకొని దళ కార్యకర్త రంగారెడ్డిని అరెస్టుచేసి తర్వాత జామీన్‌పై విడుదల చేశారు

14-7-48 వ తేదీన రాష్ట్ర చేనేత సంఘ కార్యవర్గ సభ్యుడు, కమ్యూనిస్టు నాయకుడు అయిన కామ్రేడ్ కేకూరి సుబ్బారావుగారిని 'సునపురాళ్ళపల్లె' (కడపజిల్లా) లో పోలీసులు అరెస్టుచేసి జమ్మలమడుగు సబ్‌జైలులో పెట్టారు ఈ చర్యకు అసమ్మతి తెలుపుటకై తాలూకా రైతు సంఘం ఆధ్వర్యాన కొంతమంది సబ్‌మేజిస్ట్రేటు వద్దకు రాయబారం వెళ్ళారు. రాయబారానంతరం టౌనులో వూరేగింపు జరిగింది

బళ్లారి డిటెన్యూల దుస్థితి

బళ్ళారి డిటెన్యూ క్యాంపులో మొత్తం 13 మంది కమ్యూనిస్టు నాయకులు నిర్బంధింపబడి యున్నారు ఇచ్చట డిటెన్యూలకు జైలులో ఆటల సౌకర్యాలు శూన్యం. ఖైదీల అభిరుచికి తగిన పుస్తకాలులేవు. ఇంతవరకు డిటెన్యూల కుటుంబాలకు ఎలవెన్సులు ప్రభుత్వం యిచ్చుటలేదు రాత్రులందు ఖైదీలను లాకప్‌లో యుంచుతున్నారు నిర్బంధితులైన డిటెన్యూలు, పై అసౌకర్యాలను తొలగించమని, తమపై ప్రభుత్వం నేరమారోపించి కోర్టులలో విచారించమని, లేకున్న తమను విడుదల జేయవలయునని, పబ్లిక్ లైబ్రరీలనుండి తమకు పుస్తకములు తెప్పించి సప్లయి జేయవలయునని ప్రభుత్వానికి కాలిను జేసినట్లు తెలియుచున్నది

డిటెన్యూల ఆరోగ్యవిషయంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి ఆరోగ్యం ప్రతి ఒక్కరికి ఆందోళన కల్గించుతుంది. ప్రతిదినం మూర్ఛ, ముంపులు వచ్చి గంటల తరబడి స్పృహలేకుండా యుంటున్నాట శ్రీ వావిలాలనిర్బంధింపబడిన నాటినుండిజూలై14 వరకు నిత్యం మూర్ఛ, ముంపులువచ్చుతున్నా ప్రభుత్వం వీరి ఆరోగ్యంలో ఎట్టి శ్రద్ధ తీసుకోలేదు 14 వ తేదీ (జూలై)న మూర్ఛతో శ్రీ వావిలాల 8 గం॥ స్పృహలేకుండా యున్నాడు 15 వ తేదీ పరిస్థితి మరీ విషమించింది క్యాంపులోని డిటెన్యూలందరూ ప్రభుత్వానికి అనేక పర్యాయాలు టెలిగ్రాములిచ్చినా ప్రభుత్వం కదలలేదని తెలియుచున్నది

జైలులో శ్రీ వావిలాలను పరీక్షించిన జిల్లా మెడికల్ ఆఫీసరు యిది మానసికవ్యాధని, నిర్బంధంనుండి విడుదలజేయుట చికిత్సకు అత్యవసరమని రికమండుచేసినా ప్రభుత్వం చలించలేదట. జైలులో ఖైదీలు శ్రీ వావిలాల ఆరోగ్యంపై మరింత ఆందోళన జేసిన తరువాత మాత్రమే మద్రాసుకు చికిత్సకని పంపబడ్డారు. ఇచ్చటకూడా శ్రీ వావిలాలను రక్షించుటకు విడుదల అత్యవసరమని ఇచ్చట వైద్య నిపుణులు భావించుతున్నట్లు తెలియుచున్నది. ప్రభుత్వం నేటికైనా వావిలాలను విడుదలచేస్తుందా లేక మరికొందరు భరద్వాజ్ లను సృష్టిస్తుందా? ఆంధ్రప్రజపై సమాధాన మాధారపడి యుంది

నిర్బంధంలోనున్న డిటెన్యూలందరికి వారి నిర్బంధ కారణాలు ప్రభుత్వం తెలియజేసింది ఈ కారణాలలోని దౌర్బల్యాన్ని స్పష్టపరచుటకు ఒక్క విషయంజాలు డిటెన్యూలకందరకూ వారికిచ్చిన పత్రాలలో యీ క్రింది మాటలు యున్నట్లు తెలియుచున్నది

“ఇతను సభ్యుడైన కమ్యూనిస్టు పార్టీ నేడు హింసా, నిషిద్ధ కరమైన చర్యలలో నడుపబడుతుంది. అట్టిహింసాపూరితమైన నిషిద్ధకర చర్యలలో ఇతనుగూడ పాల్గొనే సావకాశముంది ముఖ్యులైన పార్టీ సభ్యులు రహస్యంగా దాక్కొని, నేడు కమ్యూనిస్టులచేత జరుపబడుతున్న దోపిళ్లు, హత్యలు, దహనాలు మున్నగు కార్యాలను చేయించుతున్నారు కమ్యూనిస్టులు ప్రజలనుండి తమపార్టీ కార్యాలకై చట్టవిరుద్ధమైనరూపంలో డబ్బు వసూలు

* మా విలేఖరి *

చేస్తున్నారు కమ్యూనిస్టు రౌడీ చర్యలను పొగడుచూ, అవివేకులను ఆ మార్గ మనుసరించమని ప్రోత్సహిస్తూ కరపత్రాలుగూడ ప్రకటింపబడ్డాయి ఇతనుగూడ కమ్యూనిస్టు పార్టీ ముఖ్యసభ్యులలో ఒకడై యుండుటచేత రహస్య నాయకులయొక్క ఆజ్ఞలను అనుసరించి ఇతనుగూడ పైన వివరించిన నేరాలు జేయ సంకల్పించే సావకాశం కలదు

ఇతను నిర్బంధింపబడకుండాయున్న ప్రజా రక్షణ, శాంతిరక్షణ నెలకొల్పుటకు ఆటంకం గా కలదని ప్రభుత్వం భావిస్తుంది ”

పై చార్జీలతోపాటు కొందరికి మరికొన్ని యిట్టి చార్జీలే కలిపి ప్రభుత్వం నిర్బంధానికి కారణాలు జూపింది. పై నారోపించిన నేరాలలోని బలహీనతను గూర్చి వేరుగా చెప్పనవసరంలేదు కనీసం ప్రభుత్వం నిర్బంధితులు లూటీలు, దోపిళ్లు చేయుచున్నారని, చేసినారని నమ్మినవారిని న్యాయస్థానముల కెందుకు తీసుకొనిరాదు? ఇది ప్రభుత్వంయొక్క బలహీనతను స్పష్టపర్చుతుంది రుజువుజేయలేని చార్జీలకు, నిందలకు భేదంలేదు. కనుక ప్రభుత్వం తన చార్జీలను రుజువు జేసుకొనునట్లుగాని లేక డిటెన్యూలను విడుదల జేయునట్లు జూడవలసిన కర్తవ్యం ఆంధ్రప్రజలపైనున్నది. డిటెన్యూల కోర్కెలను అంగీకరించమని, శ్రీ వావిలాలను తక్షణం విడుదల చేయుమని కోరవలసియుంది.

పోలీసుల దాడులు

13-7-48 వ తేదీ సాయంత్రం సరిహద్దు రక్షణకై కోణతమాత్మకూరులోనున్న రిజర్వు పోలీసులు, అన్నవరం, జొన్నలగడ్డలలోనున్న పోలీసులు కలిసి కోణతమాత్మకూరు గ్రామంపై దాడిచేసి బజారులో కన్పించినవారిని యిండ్లలోని రైతులను, 20 మందిని విపరీతంగా కొట్టి తెల్లవారి ఉదయం 8 గంటలకు హాజరు కమ్మని సంతకములు తీసుకొని వదలి వేసినారు రెండవ రోజున ఆ గుల్లో 5 గురు రైతులను అరెస్టుచేసి నంది గామ సబ్ జైలుకు తీసుకు వెళ్ళి నిర్బంధించిరి పై గ్రామంలోని పోలీసులు 4గురు 16-7-48వ తేదిన తోట్ర గుడిపాడు వచ్చి త్రాగివచ్చి వీరిని మాచి ప్రజలు భయపడి పరారైనారు త్రాగిన మీదట గోపయ్య అనే రైతు ఇంటికి వెళ్ళి కాఫీ యివ్వమని అతను అడుగగా యెటూగాని సమయాన పాలు దొరకవని చెప్పి యెదుర కాఫీయిస్తావా లేదాఅని తిట్టుచు చెంపలు పగులగొట్టారు పైగా బండికట్టమని లేకున్న తంతామనినిర్బంధించగా అరకదున్నుమన్న యెద్దులను తోలుకవచ్చి 1½ మైలు దూరంలోనున్న కోణతమాత్మకూరు బండి కట్టించుకు వెళ్ళిరి గ్రామంలోని స్త్రీలను భయపెట్టి కోళ్ళను ప్రతిరోజూ యెత్తుక పోతూవున్నారు. ప్రతి యింటికీ వెళ్ళి ఇస్తారా లేరా యని బెదరించి త్రాగిపోతున్నారు 17-7-48 తెల్లవారు జామున అన్నవరం, జొన్నలగడ్డ కోణతమాత్మకూరులో నున్న రిజర్వు మొత్తం 150 మంది కోణతమాత్మకూరు గ్రామాన్ని చుట్టుముట్టి కన్పించిన వారినల్లా పట్టుకొని నీళ్ళపోసి చింతబరికెలతో విపరీతంగా బాదారు, తర్వాత బూతుపాటలు పాడించుకొంటూ బ్యాండుమేళాలతో వూరేగించారు యిండ్లల్లో జొరబడి స్త్రీలను బూతులు కూశారు తెల్లవారి వుదయం 9 గంటలకు హాజరు కమ్మని సంతకాలు తీసుకొని వదలినారు —

విద్యార్థి ఫెడరేషన్ పిలుపు

(7 వ పేజీ తరువాయి)

అధిక సంఖ్యాకులు బిక్షకులవలె చూడ బడుతున్నారు అనేకవేల మంది కాందిశీక విద్యార్థులు విద్యచాలించవలసి వచ్చింది. వీటితో పాటు నిరుద్యోగ సమస్య విద్యార్థులను ఎదుర్కొంటోంది ప్రజావ్యతిరేక విద్యా వ్యతిరేకప్రభుత్వపాలశీలనుఎదిరించిన్యాయమైన కోర్కెలకొరకు హక్కులకొరకు పోరాడటం మినహా విద్యార్థులకు మరొక గత్యంతరంలేదు,

ప్రజా ఉద్యోగానికి భయకంపితమయిన ప్రభుత్వం, ప్రభుత్వ పాలసీలను విమర్శించి ప్రజల హక్కుల రక్షణకు పూనుకొన్న ప్రజాస్వామిక శక్తులను ప్రజా పోరాటాలను నాశనం కావించేందుకు తయారైంది అల్ప సంఖ్యాక వర్గమయిన ధనికులా లేక అధిక సంఖ్యాకులయిన కష్టజీవుల భారత దేశాన్ని పరిపాలించాల్సింది? అనే ప్రశ్న భారత విద్యార్థుల ప్రజలముందున్నది.

పెట్టుబడిదారులు, జమిందారులు ప్రజలను దోపిడిచేయటమా లేక ప్రజాప్రభుత్వ వ్యతిరేక పాలసీని ఓడించి స్వార్థపరుల పలుకుబడి లేని సంపూర్ణ స్వతంత్ర్య ప్రభుత్వాన్ని నిర్మించి సోషలిజం వైపుకు పురోగమింప జేయుడమా అనే ప్రశ్న భారతవిద్యార్థులు, ప్రజలముందున్నది.

ఈ ప్రశ్నకు సమాధానంగా ప్రజాక్షేమ దృష్ట్యా కార్మిక, కర్షక, మధ్యతరగతి, యువజన, విద్యార్థులు విప్లవాత్మకమైన ఐక్యతను సాధించి, దేశ ఆర్థిక, రాజకీయ రంగాలపై పెత్తనంచేస్తున్న స్వార్థపరుల ప్రాబల్యాన్ని నాశనంగావించి సోషలిజ సమాజ స్థాపనకు మార్గం సుగమం చేయాలి. గత చరిత్రలో నిర్బంధాలకు వ్యతిరేకంగాను సక్రమ జీవిత పరిస్థితుల నెలకొల్పుటకు జరిపిన పోరాటాలలో విప్లవ విద్యార్థి వుద్యమం కష్టజీవులను బలపర్చి వారికి అండగా నిలబడింది ఈ సత్సంప్రదాయాన్ని ముందుకు తీసికొనిపోవుట ద్వారా దేశంలో ప్రజాస్వామిక శక్తుల ఐక్య సంఘటన నిర్మాణానికి దోహదం చేస్తుంది

"రాజకీయాలలో సంబంధంలేని విద్యార్థి వుద్యమం"అనే నినాదం అనేకమంది మితవాద నాయకులు, విద్యార్థి కాంగ్రెసు నాయకులు ప్రచారంచేస్తున్నారు. ఈ నినాదంయొక్క అర్థం స్వార్థపరులకు- ప్రజాసామాన్యానికి, పెట్టుబడి విధానంకు - సోషలిజానకి; ప్రజాస్వామ్యానికి ఫాసిజానికి మధ్య జరుగు పోరాటంలో విద్యార్థులను తటస్థతవహించమని కోరటమే. వాస్తవంగా ఈ నినాదం అర్థం ప్రజలకు-స్వార్థపరులకు మధ్య జరుగు పోరాటాలలో విద్యార్థులశక్తిని,ప్రజావాహినిలో కలపక స్వార్థపరుల సహాయానికి వుపయోగించటం యీ నినాదం అర్థం ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక పాలసీని ఎదిరించకుండా నిస్సహాయులను చేయటమే యీ నినాదం ముసుగు క్రింద విద్యార్థి కాంగ్రెసునాయకులు కొందరు కార్యకర్తలు న్యాయమైన హక్కులకొరకు జరుపు విద్యార్థి పోరాటాలను వ్యతిరేకించారు అని యీ కమిటీ ప్రకటించుతోంది ప్రజాస్వామిక విద్యార్థి సామాన్యం యీనినాదాన్ని త్రోసిపుచ్చుతుందని యీ కమిటీ విశ్వశించుతోంది.

నిరంకుశ పరిపాలనా ప్రమాదం అన్ని తరగతుల ప్రజలను, విద్యార్థులను ఎదుర్కొంటోంది. ఐకమత్యంతో యీ ప్రమాదాన్ని త్రిప్పికొట్టేందుకు పోరాడాలి

నిర్బంధ విధానానికి వ్యతిరేకంగా దినదినాభివృద్ధి పొందుతూన్న దేశవ్యాపితవిద్యార్థి పోరాటాలకు యీ కమిటీ గర్వించుతోంది. అఖిలభారత విద్యార్థి మహాసభను నిషేధించి, కాల్పులు సాగించినపుడు సమ్మెలద్వారాను ప్రదర్శనాలద్వారాను, భారత విద్యార్థులు సమాధానం ఇచ్చారు. నిర్బంధ విధానాన్ని ఖండించుతు విద్యార్థి, ఇతరడిటెన్యూలను విడుదలచేయాలని, పౌరసత్వ హక్కులు నెలకొల్పాలని, అస్సాం,బెంగాల్,బీహార్, ఢిల్లీ, తూర్పు పంజాబ్ మొదలైన విద్యార్థులు ప్రదర్శనాలు సమ్మెలు జరిపారు. విద్యార్థి ప్రజాసామాన్యంలోకి రోజురోజుకి ఈ నిర్బంధ వ్యతిరేక వుద్యమం చొచ్చుకుపోతోంది. నిర్బంధాలకు తలవంచక, ఫాసిస్టు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, ప్రజాసామాన్యానికి, స్వాతంత్ర్యానికి వీరోచిత సాంప్రదాయాలలో మూర్తీభవించిన భారత విద్యార్థులు పోరాడతారు. గూండా దళాల చేతను ప్రభుత్వ పోలీసు మిలటరీ దళాల చేతను జరుపబడుచున్న ఖూనీలను, దోపిడీని, దౌర్జన్యాన్ని లెక్కచేయక ప్రభుత్వ ఫాసిస్టుదౌర్జన్య పరిపాలనను, స్వార్థపరుల దాడిని ఎదుర్కొంటున్న భారతదేశంలోని వివిధ ప్రాంతాల కార్మిక, కర్షక, మధ్యతరగతి ప్రజలను యీ కమిటీ అభినందించుతోంది.

రాజకీయ స్వాతంత్ర్యంపైన, పౌరసత్వ హక్కులపైన, ప్రజల హక్కులపై జరుపబడుతున్న దాడిని ఐకమత్యంతో ఎదుర్కొనేందుకు ఐక్యసంఘటన నిర్మించమని అన్ని ట్రేడ్ యూనియన్, రైతుసంఘాలకు, అతివాదపార్టీలకు యితర ప్రజా సంస్థలకు యీ కమిటీ విజ్ఞప్తి చేస్తోంది. విద్యార్థి ఫెడరేషన్ తన శాయశక్తులా నిర్బంధ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతుందని, యితర ప్రజాస్వామిక శక్తులతో యీ పవిత్ర కర్తవ్య నిర్వహణలో చేతులు కలుపుతుందని కమిటీ ప్రతిజ్ఞ చేస్తోంది

ప్రభుత్వ నిర్బంధ విధానం అంతమవ్వాలని, విద్యార్థి యితర రాజకీయ ఖైదీల, విడుదల చేయాలని లేక విచారణ జరపాలని వారంట్లనురద్దుచేయాలని,దేశమంతటా నిర్బంధ వ్యతిరేక ప్రదర్శనలు జరపాలని దేశ వ్యాపితంగా నిర్బంధ వ్యతిరేక ఆందోళన సాగించమని విద్యార్థి ఫెడరేషన్ యూనిట్లకు యీ కమిటీ పిలుపు యిస్తోంది- నిర్బంధ విధానం ప్రజల సమస్యలను పరిష్కరించదు గాన ప్రభుత్వపు యీ పంథా జయించలేదని యీ కమిటీ గాఢంగా నమ్ముచున్నది. తిండి, బట్ట, విద్య, ఉద్యోగాలకొరకు జరుగుపోరాటాలు, ప్రభుత్వ దమన నీతి వ్యతిరేకంగా జరుగు ఆందోళన ప్రజాస్వామిక శక్తులను అణచలేవని రుజువు చేస్తున్నాయి. ఐకమత్యం ద్వారా, దృఢతరమైన శక్తితో ప్రజాస్వామిక విజయానికి, సోషలిష్టుమార్గానికి ప్రజాతంత్ర శక్తులు పురోగమించుతాయి

ర్శను ఆత్మవిమర్శను తావులేదు. జుజోవిక్,

హెబ్రాన్, సెంట్రల్ కమిటీ సభ్యులను విమర్శించిన అపరాధానికి పార్టీనుంచి వెళ్ళగొట్టటం జరిగింది. పూర్తిగా టర్కీ జైల్లోని ఖైదీల పరిస్థితిలా ఉన్న ఆ నియంతృత్వం సహించతగినది కాదు

కాని పైన ఉదహరించిన విమర్శను సరి అయిన దృక్పథంతో చర్చించుటకు బదులు ఇవన్నీ వచ్చి అబద్ధాలని బుకాయించటానికి యుగోస్లోవియా పార్టీ నాయకులు పూనుకున్నారు. పైపెచ్చు తమ అసమర్థతను తప్పులను కప్పిపుచ్చుకోటానికి వెంట వెంటనే అతి వాద చట్టాలను ప్రకటించారు

గ్రామసీమలో ధనికవర్గాన్ని రద్దుచేసేందుకు, కార్మికవర్గ నాయకత్వాన, ఉత్పత్తి పెంపుదలతోపాటు రైతులను సమీకరించి సహకారవ్యవసాయానికి కృషి చేయవలసి ఉంది. కార్మికవర్గ నాయకత్వమే, సహకార వ్యవసాయ క్షేత్రాలకు అవసరమైన యంత్రోత్పత్తిని చేసి సోషలిస్టు సమాజాన్ని స్థాపించగలదు. దీనికోసం చేయవలసిన ప్రయత్నమేమీ లేకుండానే యుగోస్లోవియా నాయకులు తొందరపాటుగా చట్టాలు చేస్తున్నారు ఈ మాదిరి వృథా ప్రయాసతో తాముకూడా వర్గ దృక్పథంతోనే పనిచేస్తున్నామని బుకాయిద్దామని అనుకున్నా వారి తొందరపాటు చర్యలు అనవసర కల్లోలానికి దారితీస్తాయి ఇది ధనికవర్గం అవలంభించే విధానం కాని వర్గ దృక్పథం కల కార్మిక నాయకులు అవలంభించాల్సిన విధానం కాదు.

దీనికంతకీ కారణం యుగోస్లోవియా కమ్యూనిస్టుపార్టీలో ఇంతవరకు కనుమరుగున ఉన్న సంకుచిత జాతీయశక్తులు ఇప్పుడు బైట పడి ఈ ప్రజావ్యతిరేకపంథాకు దారితీశాయి

కలకాలంనుంచి యుగోస్లోవియా కమ్యూనిస్టుపార్టీ అంతర్జాతీయ రుజువర్తనకు యశస్సు గాంచిన మార్గంనుంచి తప్పుదోవన సంకుచిత జాతీయమార్గంలో పోతుంది.

అంతర్జాతీయ పరిస్థితులను సరిగా అంచనా వేయలేక సామ్రాజ్యవాదుల బుకాయింపులకు లోనై సామ్రాజ్యవాదులకు సౌకర్యాలు కలుగ జేయటముద్వారా వారితో సందు చేసుకుని యుగోస్లోవియా 'స్వాతంత్ర్యాన్ని' రక్షిస్తున్నామని అనుకుంటున్నారు ఈ విధానం యుగోస్లో

(4వ పేజీ తరువాయి)

వియా రక్షణకు లేక సామ్రాజ్యవాద దేశాలకుబానిసగా సోవియటు వ్యతిరేక దేశంగా తయారు చేస్తుంది. అప్పుడే సహాయ సంపత్తి నిచ్చే సామ్రాజ్యదేశాలకన్న సోవియటు యూనియన్ తమ స్వాతంత్ర్యానికి ఎక్కువ అపాయము అని పాట పాడుతున్నారు.

ఇండియాలోని పురోగామి శక్తులు టిటో పతనం ఎంత నష్టమైనదిగా భావించినా టిటో అవలంభిస్తున్న సోవియట్ వ్యతిరేక నిరంకుశ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తారు

అసలు విషయాన్ని మరుగుపరుస్తూ వీరిని కీచులాటలోకి దించి సామ్రాజ్యవాద దేశాలు, లాభం పొందాలని చేసే ప్రయత్నాలను విచ్ఛిన్నంచేసేందుకు, యుగోస్లోవియా పురోగామి శక్తులు, యువకులు సరియైన దృక్పథంతో తమ నాయకత్వంలోని లోపాలని దిద్దుతారని ఆశిస్తాం. సోవియట్ ప్రజల అండతో, ప్రపంచ పురోగామి శక్తుల ఐక్యతతో, ఆంగ్లో అమెరికన్ దురాక్రమణ విధానాన్ని సామ్రాజ్య ప్రణాళికల్ని చివరంట నాశనంచేస్తారని ఆశిస్తాం.

'శాంతి' మహాసభ

1-9-48 బెజవాడ

ఇవాళ బెజవాడ మునిసిపల్ స్కూలులో జిల్లా పోలీసు అధికారులందరూ జిల్లా యొక్క పరిస్థితులను గూర్చి చర్చించడానికి సమావేశమయ్యారని, దానికి జిల్లాలోని ప్రముఖ కాంగ్రెసు వాదులుకూడ హాజరయ్యారని తెలుస్తోంది సమావేశం రహస్యంగా జరిగిందట జిల్లాలోని శాంతి భద్రతలకు కమ్యూనిస్టుల ప్రమాదమును గురించి కమ్యూనిస్టుల ప్రమాదమును గురించీ, కమ్యూనిస్టులనే విధముగా అరికట్టవలసిన విషయాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది ఈ సభ బెజవాడలోని ప్రముఖ న్యాయవాది అయిన సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతన జరిగినట్లు ఈ సభలో జిల్లా కలెక్టరు డి. యస్ పి గార్లు కూడ పాల్గొన్నారని తెలుస్తోంది.

(మా విలేఖరి)

విద్యార్థి కాంగ్రెసువాదుల దుండగాలు

—०:०—

ఇటీవల కాటూరులో కాంగ్రెసు వాదుల మనుకునే కొంతమంది హోమ్ గార్డ్సులో చేరారు వీరి పిల్లలయిన కొంతమంది విద్యార్థి కాంగ్రెసు సభ్యులుగా చేరమని విద్యార్థులను నిర్బంధించుతున్నారు చేరలేకపోతే అరెస్టు చేయించుతామని బెదిరించుతున్నారు ముఖ్యంగా ఫెడరేషన్ సభ్యులపై వీరి దౌర్జన్యం మితిమీరుతోంది పొడుస్తామని కిరిసెలు చూపించారు ఒక విద్యార్థిని పావుగంటసేపు గుంజిలు తీయించారు. అంతేగాకుండా హోమ్‌గార్డ్సులను తిట్టారని అబద్ధాలుచెప్పి హోమ్‌గార్డ్సును విద్యార్థులపైకి వుసికొల్పుతున్నారు. హోమ్ గార్డ్సు తమ బిడ్డలు చెప్పింది యెంతవరకో తెలుసుకోకుండా విద్యార్థులపై దౌర్జన్యాలకు దిగుతున్నారు. విద్యార్థులను నీచంగా దుర్భాష లాడుతున్నారు. తన లంచగొండి తనాన్ని విమర్శించినందువల్ల మునసబుకు విద్యార్థి ఫెడరేషన్ కంటకమైంది. కేసులు పెట్టిస్తానని విద్యార్థులను బెదరిస్తున్నాడు

(8వ పేజీ తరువాయి)

నెహ్రూ:—నిన్నటి కుట్రకుంకలు మీరు నాకు మార్క్సు ప్లానును గూర్చి బోధచేయ సాహసిస్తున్నారా?

ఈ సమాధానం అనంతరం పండిట్ జీ తన ప్రయాణాన్ని కొనసాగించ దలచాడు. తమ అసలు కోర్కెలకు సరియైన సమాధానం రాక పోవుటచేత విద్యార్థులు కారునడ్డగించారు. నెహ్రూ విపరీత కోపంతో మండిపడ్డాడు. కాని కోపం యిచ్చట పరిస్థితిని చక్కబెట్ట దని గుర్తించి అరెస్టయిన వ్యక్తుల విషయం 'విడివిడిగా' ఆలోచిస్తానన్న వెనుకటి వాగ్దానాన్నే వల్లించాడు. "తిరిగి విద్యార్థులను మీరంతా కమ్యూనిస్టులు, 'పీపుల్సు ఏజ్' పాఠం నాకు ఒప్పచెప్పుతున్నారు" అనినిందించాడు.

పండిట్ జీయొక్క పైసమాధానంతో ఒక విద్యార్థి ఉద్రేకమై నెహ్రూను తమ్ము "బిర్లా 'హిందుస్థాన్ స్టాండర్డు' పత్రికనుబట్టి పట్టమంటారా?" అని ప్రశ్నించాడు. అచ్చటనున్న విద్యార్థులలో మెజారిటీ కమ్యూనిస్టులు గారని: భవిష్యత్తులో తాము కమ్యూనిష్టులయిన అది నెహ్రూ నేడు అనుసరిస్తున్న రాజకీయాల చలవ వల్లనే తప్ప మరేం కాదని జవాబిచ్చాడు.

దేశంలో దినదినం అధికమవుతున్న ప్రజల పౌరసత్వ హక్కులపై దాడులకు కారణం అడుగగా "మతకలహాలు ద్వేషాలు చెలరేగి యున్న యీరోజులలో ప్రజలకు పౌరసత్వ హక్కులనివ్వలేవు" అన్న నెహ్రూ సమాధానం యీ జబాబు సర్వాబద్ధమని ఎరిగిన విద్యార్థులను మరింత ఉద్రిక్తులను చేసింది. వెనుక బ్రిటీషు సామ్రాజ్యవాదులు, హిట్లరు రాక్షసుడు గూడ ఇదే కారణాలు చెప్పి ప్రజలను అణచారని చెప్పారు. దీనికి సమాధానంగా "అవును చేశారు. వారు చేసినది సరియైనదే!" అన్న నెహ్రూ జవాబు విద్యార్థులను ఆశ్చర్య చకితులను జేసింది.

వాదన, వరుస, వాయివదలి "కమ్యూనిస్టు పార్టీ దేశంపైయుద్ధం ప్రకటించింది. మేం దానిని నిర్మూలించాలని నిశ్చయించాం" అని పండిట్ జీ ప్రకటించాడు. "విద్యార్థి ఫెడరేషను విషయమేమిటి?" అని విద్యార్థులు ఒక్కసారి అరచారు.

"విద్యార్థి ఫెడరేషన్ గూడ కమ్యూనిస్టుల సంస్థే మీరు నన్ను యీ సమస్యలో అవివేకిగా జేయలేరు." అన్న నెహ్రూ సమాధానానికి "ఇందులో రవ్వంతయినా సత్యం లేదు" అని విద్యార్థులు జవాబిచ్చారు.

నేడు రాష్ట్రాలలో ప్రవేశపెట్టిన నిర్బంధ చట్టాల అవసరం, చివరకు బ్రిటీష్ కోర్టులు గూడ తొలగించ సాహసించని 'హెబియస్ కార్పస్' హక్కు ఎందుకు తొలగించవలసి వచ్చిందని ప్రశ్నించగా "ఇది అంత ప్రాథమికమైన మానవ హక్కా?" అని నెహ్రూ ప్రశ్నించాడు. ఒకలావిద్యార్థి అవునని సమాధానమివ్వగా "అయితే ఇది రష్యాలో లేదు" అని చెప్పి, యీ విషయంలో తాను పందెం వేయుటకు గూడా సిద్ధం అన్నాడు.

"మీ నాయకులను ముగ్గురు, నల్గురిని అరెస్టు జేసినందుకు, అదీ కొద్దినెలల క్రితం జరిగిన దానికి మీరంతా రగడ చేస్తున్నారు. మేము సంవత్సరాలు నిర్బంధిపబడ్డాం. కాని అప్పుడు మీరు చేతులు ముడిచి కూర్చున్నారు. యిప్పుడు యిలాగ గొడవచేస్తున్నారు" అని విద్యార్థులకు నెహ్రూ బోధించాడు.

"బ్రిటిషు తుపాకులను, లాఠీలను, భరించినది మేం. ఇప్పుడు మీరు "గొడవ, గల్లంతని" పేరుపెట్టిన ఆందోళనచేసి మీవిముదలకు కృషి చేసిన వ్యక్తులంగూడా మేమే" అని విద్యార్థులు జవాబిచ్చారు.

ఇంతవరదాకా జరుగుచున్న పరిస్థితులను శాంతంగా పరిశీలిస్తున్న ఒక విద్యార్థిని ముందుకువచ్చి "పండిట్ జీ! ఇంతవరదాకా మీరు అనేక శుష్కవాగ్దానాలు చేశారు. వాటి విలువను నేడు మేము గ్రహించగల్గాం. ఈ అరెస్టులనుగూర్చి మీరేమైనా చేయదలచిన, మీరు మాకు వ్రాతమూలకంగా హామీ యివ్వండి!"

"మీకు వ్రాతమూలకమైన సమాధానం కావాలా? వ్రాసి యిస్తాను. వారు ఎప్పటికీ విడుదల చేయబడరని వ్రాసియిస్తా" అని నెహ్రూ సమాధానం చెప్పి హడావుడిగా కారు నడుపుకు వెళ్ళాడు.

విద్యార్థులు యీ విషయాలన్నీ అచ్చట ప్రోగయిన వేలకు వేల ప్రజలకు చెప్పుతుకు ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించి సభ జరిపారు. సభలో గల్లంతుచేయ ప్రయత్నించిన ఒక సి. ఐ. డీ. ని సభనుండి నెట్టివేసారు. జయప్రదంగా సభ జరిపారు. 144 సెక్షన్‌ను ధిక్కరించి ఊరేగింపు జరిపారు. పోలీసులకు, అధికారులకు చేయిచేసుకొనే సత్తా లేకపోయింది. ఇదీ ఢిల్లీ విద్యార్థులు నెహ్రూ ప్రభుత్వ నిర్బంధ విధానానికి ఇచ్చిన జవాబు.

—(స్టూడెంటునుండి

కూలీల ప్రాణంఅంటే

యజమానులకు లెక్కలేదు.

గూడూరు "కుమారా" మైకాగనిలో అచ్చిరాము అనే కూలీ పనిచేస్తుండేవాడు. దంపర కూలి డ్రైవరు యీ అచ్చిరామును పిలిచిబెల్టు వేయమనగా అతడు బెల్టు తగిలించబోగా జుట్టు యింజనులో యిరుక్కొని తీవ్రంగా గాయపడ్డాడు. హాస్పిటల్‌లో చేర్చినప్పుడు మాత్రం యజమానులు కొద్దికాలం శ్రద్ధచూపారు. తరువాత అదికూడలేదు. హాస్పిటల్‌లో నయంలేనందువలన యింటికి చేర్చబడ్డాడు అచ్చిరాము యజమానితో మొరపెట్టుకుంటే యజమానికి 'హృదయపరివర్తన' కలిగి 8 ముంతల వడ్లు మాత్రం యిచ్చి పొమ్మన్నాడు.

కార్మిక నష్టపరిహారచట్టం ప్రకారం ఆకూలీకి యజమాని గాయం మాన్పించుతూ, యింటి ఖర్చులకు కూలి యివ్వాల్సివుంది. అయితే చట్టాన్ని ధిక్కరించిన యజమానులను శిక్షించేదెవరు.? గాయంతో 7 నెలలు మంచంలోపడి అల్లాడుతూ తుదకు 18-7-48న ముదుసలి తల్లిని, భార్యను, తమ్ముడిని వదలి మరణించాడు. ఆ కూలీకి యజమానులు నష్టపరిహారం యివ్వాల్సివుంటుంది. ఈవిషయమై మైకా కార్మిక సంఘం అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నది.

కాయి. పోలీసులు 10 పుట్ల ధాన్యం, వేల రూపాయల నగదు లూటీ చేశారు.

సూర్యాపేట, నల్లగొండ;

ఇవి ప్రజలకు చాల బలమైన కేంద్రాలు అసలు ప్రజాపోరాటం నల్లగొండలోనే ప్రారంభమైంది ఈ ప్రాంతాలలో గెరిల్లా దళాలు చొరవతీసుకొని పెద్ద ఎత్తున మిలటరీ, పోలీసు, రజాకార్ల స్థావరాలపైదాడులు చేశాయి. యీ ప్రాంతాలలో పోలీసుల దాడులు చాల తక్కువేయని చెప్పవచ్చు మొత్తం 53 మంది గూండాలు, పోలీసులు హతమార్చబడ్డారు ఒక గూండాక్యాంపు క్యాంపు తగులబెట్టబడింది ఒక స్టెన్‌గన్, 30 తూటాలు, 50 డ్రస్సులు దొరికాయి. రజాకార్లకు చెందిన 54 గొర్రెలు స్వాధీనం చేసుకోబడ్డాయి కొడగండ్ల, గుంపెన మిలటరీ క్యాంపులమీద దళాలు దాడిచేసినపుడు పోలీసులు మొత్తం 2000 రౌండ్లు గాలిలో కాల్చారు.

మొత్తం యీ మూడు నెలల్లో చేరిన వార్తలుమట్టుకు చూస్తే, 180 మంది ప్రజలు చనిపోయారు. 232 మంది పోలీసులు, గూండాలు, రజాకార్లు, గ్రామపెత్తందార్లు హతమార్చబడ్డారు.

భూమి పంపకం

అయితే తెలంగాణా రైతు యిన్ని యిడుములు పడుతూ, యింత నష్టం పొందుతూకూడా, ఎందుకు నిలబడి పోరాడుతున్నాడు? అంత ఉత్సాహముతో శత్రువు నెందుకు ఎదిరించ గల్గుతున్నాడు? చాలా తక్కువ ఆయుధాలతో శత్రువుకు అంత ఎక్కువ నష్టం కలుగజేస్తున్నాడంటే, ఆ శక్తి అతనికి ఎక్కడనుంచి వచ్చింది?

వీటన్నిటికి ఒకటే జవాబు అదేమిటంటే? "దున్నే వాడికే భూమి" కాంగ్రెసు ప్రభుత్వం వలె వాగ్దానాలు చేయటం కాదు. సోషలిస్టుల వలె కేవలం నినాదాలు యివ్వటంకాదు. తెలంగాణా అంతటా ప్రజారాజ్యం ఏర్పడిన ప్రతిగ్రామంలోనూ, ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీల ప్రోత్సాహంతో ప్రజలచే ఎన్నుకోబడిన గ్రామ పంచాయితీలు యీ నినాదాన్ని వెంటనే ఆచరణలో పెట్టాయి రైతు

(20 వ పేజీ తరువాయి)

తాను పూర్వం కోల్పోయిన భూమిని తిరిగి తెచ్చుకోగలిగాడు ఏమీలేని రైతుకు భూమి యివ్వబడింది వ్యవసాయకూలీలుకూడా భూమి సంపాదించుకోగలిగారు తన జీవితం రెండింతలు పెరిగింది. ఒక్కొక్క తాలూకాలోను యీ మూడు నెలలలో భూముల పంపకం ఎట్లా జరిగిందో చూడండి!

★ భువనగిరి తాలూకాలో 15000 ఎకరాలు ప్రభుత్వ భూమి, భూస్వాముల భూమి పంచారు 20,000 ఎకరాలు అన్యాక్రాంత పొలాలు తిరిగి యిప్పించారు భూములమీద శాశ్వతహక్కు యిచ్చివేశారు యింకొక 30 000 ఎకరాలు పంచుకొన్నారు

★ జనగామ, వరంగల్ తాలూకాలలో 600 పుట్ల ధాన్యం ప్రజలకు పంచిపెట్టబడెను 6000ఎకరాల దేశముఖుల భూమిని స్వాధీనం చేసుకొన్నారు.

★ నల్లగొండ, సూర్యాపేట, మానుకోట తాలూకాలలో 250 గ్రామాలలో 30,000 ఎకరాల భూమిప్రజలకు పంచిపెట్టారు.

★ మిర్యాలగూడెం తాలూకాలో 5,300 ఎకరాలు ప్రజలు స్వాధీనం చేసుకొని గట్లు పెట్టుకొంటున్నారు

★ ఖమ్మం, మధిర మొ॥ తాలూకాలలో యిదేవిధంగా పంచిపెట్టబడ్డాయి పూర్తి వివరాలు రాలేదు

ఈ ప్రకారం తెలంగాణా అంతటా ఒక లక్ష ఎకరాలకుపైగా ప్రజల అధికారంలోకి వచ్చింది

భూమిమీద తనకు తిరిగివచ్చిన యీ హక్కును తెలంగాణా రైతు పోగొట్టుకొనదలచుకోలేదు తన ప్రాణాన్నొడ్డి కాపాడుకొంటాడు

ఇండియన్ యూనియన్ సైన్యాలు సహాయము చేసినాసరే చెయ్యకపోయినాసరే స్టేటుకాంగ్రెసు కలసివచ్చినా రాకపోయినాసరే తెలంగాణా రైతు నిలబడి పోరాడుతాడు నైజాంను తుదముట్టించి విశాలాంధ్రలో ప్రజారాజ్యానికి పునాదివేస్తాడు

ప్రచార కార్యదర్శి,
ఆంధ్ర మహాసభ.

'స్వతంత్ర' భారతంలో నిరుద్యోగం!!!

బి. కాం చదివిన జమాను

కలకత్తా, జులై 15

కలకత్తా స్కూళ్ళ యిన్స్పెక్టరు తన ఆఫీసుకు యీమధ్య కొందరు జమానులను నియమించాడు. వారిలో ఒకతను కలకత్తా యూనివర్శిటీలో బి కాం డిగ్రీ పుచ్చుకున్నాడు. రెండవ అతను ఇంటర్ మీడియెట్ చదివాడు

ఎం. ఎ. చదివిన కాన్‌స్టేబుల్

బీహారు ప్రభుత్వ పోలీసుశాఖ ఉద్యోగాలకు దరఖాస్తు పెట్టుకున్నవారిలో చాల మంది ఎం ఎ చదివినవారున్నారట కొంత మంది ఇంటర్ మీడియట్, మెట్రికులేషన్ విద్యార్థులుకూడ వున్నారట. ఇంకా యే యితర వుద్యోగాలు దొరక్కపోవుటవల్ల కడుపు కక్కుర్తికి పోలీసు కాన్‌స్టేబులు వుద్యోగానికి దరఖాస్తు పెట్టుకున్నారట

— (పాట్నా 'జనశక్తి' ఆధారం)

కరువు!!!

ఇచ్ఛాపూర్ మెటల్ అండ్ స్టీల్ ఫ్యాక్టరీ ప్రభుత్వ ఆధ్వర్యాన నడుపబడుతున్న ఆయుధాలు తయారుచేసే ఫ్యాక్టరీ దీనికి సంబంధించిన కో-ఆపరేటివ్ స్టోర్సులో పనిచేసే ఒక వుద్యోగి వుద్యోగంనుండి వెళ్ళిపొమ్మనడంవల్ల (రిట్రెంచిమెంటు) విషం త్రాగి చనిపోయాడు. ఉద్యోగంనుండి రిట్రెంచి చేసినప్పుడతనికివ్వవలసిన జీతం తాలూకా డబ్బు యివ్వలేదట

కలకత్తా జులై 15

లక్నో జులై 18

"ఆర్యా, నాకు ప్రతినెలా కరువుభత్యంతోసహా 72 రు వస్తున్నవి నేను 9 మందిని పోషించాలి. నాకరకం ముతకబియ్యం కొనుక్కుంటున్నా మాయింట్లో యెవరం ఒకపూటకంటె యెక్కువభోజనం తీసుకోవడంలేదు" అనిజిల్లామేజస్ట్రీటుఆఫీసులో పనిచేసే గుమస్తా కమీషనరు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చాడట (అమృత బజారు పత్రిక)

తెలంగాణాలో వ్యవసాయక విప్లవం

గత మూడు నెలలలో తెలంగాణాలో జరిగిన ఘటనలు హైదరాబాదు ప్రజాపోరాటంలో సువర్ణాక్షరాలతో లిఖించబడవలసిన వని చెప్పవలెను. ఒక వైపున హైదరాబాదు-ఇండియాన్ యూనియనుల మధ్య ఎడతెగని సంప్రతింపులు, రాయబారాలు, రాజీబేరాలు జరుగుతుంటే, మరొకప్రక్క తెలంగాణాలో ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన ప్రజలు గెరిల్లా దళాల సహాయంతో నాజీ నైజాంమూకల నెదిరించుతూ పాత మార్చుతూ, దేశముఖుల, జాగీర్దారుల పాలనకు స్వస్తివాచకం చెపుతూ, ప్రజాపోరాటాన్ని నూత్న స్థాయికి తీసుకొనిపోయారు.

ఏప్రిల్, మే, జూన్ - యీ మూడు నెలలలో జరిగిన పోరాటాల వివరాలు యీ క్రింది పట్టికలుచూస్తే కళ్ళకు కట్టినట్లు కన్పవుతాయి. అవి కేవలం అంకెలుమాత్రమే కావు. ప్రతి గ్రామములోకూడా, ప్రతిసారి క్రూర హింసలు, మానభంగాలు, అరెస్టులు, గృహదహనాలు, లూటీలు - యివన్నీ క్రమం తప్పకుండా జరిగినాయి

ముఖ్యంగా యీ మూడు నెలలలో నైజాం రాక్షసులు చేసిన పైశాచిక కృత్యాలు ఏ మానవుడు సహించలేనంతటి ఘోరమైనవి. యుద్ధకాలంలో హిట్లరుయొక్క నాజీ జర్మనీలోకూడా, అటువంటి ఘటనలు మీరు వినియుండరు.

ఉదాహరణకు 4-4-48 తేదీని భువనగిరి తాలూకా కోటమర్రి గ్రామంపై నైజాం రిజర్వుదళం, అశ్వికదళం దాడి చేసింది. 50 మందిని అరెస్టుచేసి, యీతముండ్లు, బలుసుముండ్లు, తుమ్మముండ్లు కొరడాలల్లించి, ఆ కొరడాలతో, దేహం పగిలి నెత్తురు వరదలయ్యేటట్లు కొట్టారు. చెప్పలు, గుడ్డలు గుంజుకొన్నారు. ఆ బట్టలన్నింటికి నిప్పంటించి, ఆ నిప్పుచుట్టూ ముండ్లుపోసి, ఆముండ్ల మీద నిప్పుసెగ తగిలేటట్లు ప్రజలను నడువమని సన్నీలతో పొడుస్తూ బాధించారు. మంటలకు దూరంగా తొలగితే చుట్టూవున్న పోలీసులు బూటు కాళ్ళతో తన్ని, తుపాకి మడమలతో పొడిచారు.

10-5-48 తేదీని లద్దునూరు, మద్దూరు, సలాఖుపూరు, ధర్మాముల, ముస్త్యాల మొదలైన ముస్లిం గ్రామాలనుండి, 100 రజాకార్లు అక్కరాజుపల్లిమీద దాడిచేసి, కనపడ్డవారినల్లా కత్తులతో నరికి, బరిసెలతో పొడిచి, తుపాకులతో కాల్చి చంపారు. గడ్డివామిలో దాక్కున్న కుటుంబాన్ని పసికందులతో సహా



శ్రీ బద్దం యల్లారెడ్డిగారు

కాల్చి చంపారు. కట్టా మల్లయ్య అను హరిజనుని తల్లి (60) భయంతో బావిలో దుముకగా తుపాకులతో కాల్చి చంపారు, భార్య (30) గర్భిణీస్త్రీని బరిసెలతో పొడిచి చంపారు. బిడ్డ (4 సం॥లు) కొడుకు (2 సం॥) మేనల్లుడు (12 సం॥) భయంతో గడ్డివాములో దాక్కొనగా దానిని తగులబెట్టి చంపారు. భూస యల్లయ్య, పురిమాని చిన అయిలయ్య, గొలుసు కొమరయ్య మరి ముగ్గురను మెడ నరికి, కసాయివాండ్లలాగ చంపారు. గోరంతల వీరయ్య, కొడుకు రామయ్యను వంగబెట్టి కత్తితో నరికి చంపారు. మరోనలుగురిని గూడ యిదేవిధంగా చంపారు.

అంతటితో వూరుకోలేదు. యిండ్లన్నింటికి నిప్పంటించారు. 70 మంది స్త్రీల-పురుషుల నల్లపూసలు తెంచుకొన్నారు.

నైజాంరాక్షస విహారం వివరాలు

భువనగిరి తాలూకాలో

మొత్తం 60 గ్రామాలపై దాడిచేశారు. 70 మంది రైతులను చంపారు. 5 గ్రామాలను తగలబెట్టి, 12 మంది స్త్రీలమంగళసూత్రాలు తెంచారు. 42 గడ్డివాములను తగులబెట్టారు. పన్నులు చెల్లించకపోతే-స్త్రీల రవికెలువిప్పి రొమ్ములమీద పొడుస్తామని బెదిరించారు.

ప్రజలు ప్రతీకారంగా మొత్తం 153 రు రజాకార్లు, పోలీసులు, గ్రామ పెత్తందార్లు దేశముఖులను చంపారు. ఒక పోలీసులారీని తగులబెట్టారు.

జనగామ తాలూకాలో

యిప్పగూడెం, చటకోడూరు, పెదపాడు నెదతిగొప్పుల ధర్మాపురం దేవరుప్పల, రంగాపురం, కొలుకొండ్ల, శితాపురం, ఆవేరు గ్రామాలపై పోలీసులు, రజాకార్లు దాడి చేశారు. మొత్తం 45 మంది రైతులనుచంపారు. 75 గురు పోలీసులు గూండాలు చచ్చారు. రమారమి 2, 50, 000 ల విలువగల ఆస్తి నష్టమయింది.

8 గ్రామాలు తగులబెట్టారు.

మానుకోట తాలూకా

పెద్దగూడూరు, జల్లపల్లి, సంకుస, చెట్లముప్పారం, బలపాల,అచ్చాయిపాలెం, మోదుగుల, బయ్యారం మొ॥ గ్రామాలపైదాడిచేశారు 18మందినివివిధ రకాలుగా హింసించి చంపారు. ప్రతీకారంగా ప్రజలు 13 పోలీసులు, గూండాలనుచంపారు. ఒక దేశముఖు గడీని నాశనం చేశారు. ప్రజలకు మూడు తుపాకులు దొరి

(మిగతా 19 వ పేజీలో)